# షెడ్యూల్డ్ కులాలకు పదవతరగతి తరవాత ఉపకార వేతనాల కోసం బడ్జెట్ అవగాహణపై శిక్షణ కార్యక్రమం

ఫెసిలిటేటర్లకు శిక్షణా మార్గదర్శిని

NCDHR
CBGA

ఈ పత్రం ప్రైవేట్ సర్క్యులేషన్కి మాత్రమే, వెలకి అమ్మేది కాదు. ఎక్కడి నుంచి తీసుకున్నారన్నది తెలియచేసినప్పుడు ఇందులోని అంశాలను విద్యకి, వాణిజ్యేతర ఉద్దేశాలకు వినియోగించుకోటానికి ఎటువంటి లిఖిత అనుమతి అవసరం లేదు.

కాపీరైట్@2021 సెంటర్ ఫర్ బడ్జెట్ ఎండ్ గవర్నెన్స్ అకౌంటబిలిటి (సిబిజిఎ), నేషనల్ కాంపేన్ ఆన్ దళిత్ హ్యూమన్ రైట్స్ (ఎన్సిడిహెచ్ఆర్)

**రాయటంలో సిబిజిఎ నుంచి సహకరించినవారు:**

శృతి అంబస్త్, సిమోంతి చక్రవర్తి, రాహత్ తస్నీమ్, జావెద్ ఆలం ఖాన్

**రాయటంలో ఎన్సిడిహెచ్ఆర్ నుంచి సహకరించినవారు:**

జనో వర్ఘీస్, అదికంద సింగ్, బీనా పల్లీకల్

**తెలుగు అనువాదం:**

కె. సురేశ్

**డిజైన్:**

కామన్ సాన్స్, 1729, సెక్టర్ 31, గుర్గావ్, హర్యానా

**ప్రచురణ:**

సెంటర్ ఫర్ బడ్జెట్ ఎండ్ గవర్నెన్స్ అకౌంటబిలిటి (సిబిజిఎ)

బి-7 ఎక్స్టెన్షన్/110 ఎ (కింది అంతస్తు), హర్సుఖ్ మార్గ్,
సఫ్దర్జంగ్ ఎన్క్లేవ్, కొత్త ఢిల్లీ – 110029
ఫోన్: +91-11-49200400/401/402 ఈ మేల్: info@cbgaind.org
వెబ్సైట్: www.cbgaindia.org

నేషనల్ కాంపేన్ ఆన్ దళిత్ హ్యూమన్ రైట్స్ (ఎన్సిడిహెచ్ఆర్)

8/1, సౌత్ పటేల్ నగర్, రెండవ అంతస్తు కొత్త ఢిల్లీ - 110008
ఫోన్: +91-11-25842249 ఈ మేల్: info@ncdhr.org.in
వెబ్సైట్: www.ncdhr.org.in

**ఆర్థిక సహకారం:**

ఈ ప్రచురణలోని పని ఇంటర్నేషనల్ బడ్జెట్ పార్టనర్షిప్ – స్పార్క్, ఇండియా వారిఆర్థిక సహకారంతో జరిగింది.

ఈ ప్రచురణలోని అభిప్రాయాలు రచయితలవి, ఇవి సిబిజిఎ లేదా ఎన్సిడిహెచ్ఆర్ దృక్పథాన్ని లేదా అభిప్రాయాలను వ్యక్తీకరించవు.

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| I. | **పరిచయం** | 3 |
| | ఉద్దేశం | 3 |
| | శిక్షణ కార్యక్రమం పాల్గొనే వాళ్లు ఎవరు? | 3 |
| | శిక్షణ మాడ్యూల్ స్వరూపం | 4 |
| II. | **శిక్షణ కార్యక్రమం అంశం** | 5 |
| III. | **శిక్షణ కార్యక్రమం చట్రం తెలుసుకోవటం** | 7 |
| IV. | **ఏర్పాట్లు, అమలు** | 7 |
| | శిక్షణా అవరాల అంచనా | 7 |
| | సెషన్లు జరిపే స్థలం | 7 |
| | అంచనాలు/క్విజ్లు | 8 |
| | బృంద పని | 8 |
| | సెషన్ల మధ్య కమ్యూనికేషన్ | 9 |
| | సెషన్ల బయట శిక్షణార్ధులతో కమ్యూనికేషన్ | 10 |
| V. | **ఫెసిలిటేషన్కి సాధారణ సూచనలు** | 11 |
| VI. | **సెషన్ ప్రణాళికలు** | 11 |
| | సెషన్ 1: బడ్జెట్ మౌలికాంశాలు, బడ్జెట్ ట్రాకింగ్ | 15 |
| | సెషన్ 2: బడ్జెట్ల లోపలి విషయాలు – అంకెల వెనక | 18 |
| | సెషన్ 3: అందరినీ కలుపుకోటానికి బడ్జెటరీ వ్యూహాలు | 18 |
| | సెషన్ 4: జ్ఞానాన్ని కార్యాచరణలోకి మలుచుకోవటం | 21 |
| **అనుబంధం I: క్విజ్లు** | | 23 |
| **అనుబంధం II: వర్క్ షీట్స్** | | 29 |
| **అనుబంధం III: ఫీడ్బ్యాక్ ఫారం** | | 33 |
| **అనుబంధం IV: శిక్షణా అవసరాల అంచనాకి నమూనా ప్రశ్నలు** | | 35 |
| **అనుబంధం V: ఫెసిలిటేటర్కి వనరులు** | | 39 |

# పొడి అక్షరాలు

| | | |
|---|---|---|
| ఎ/ ఎఇ | వాస్తవిక ఖర్చు | Actual Expenditure |
| బిఇ | బడ్జెట్ అంచనాలు | Budget Estimates |
| సిబిజిఏ | సెంటర్ ఫర్ బడ్జెట్ ఎండ్ గవర్నెన్స్, అకౌంటబిలిటి | Centre for Budget and Governance Accountability |
| సిఎస్ఎస్ | కేంద్రం స్పాన్సర్ చేసిన పథకాలు | Centrally Sponsored Scheme |
| ఎంసిక్యు | పలు వాటి నుంచి సమాధానం ఎంచుకునే ప్రశ్నలు | Multiple Choice Question |
| ఎన్సిడిహెచ్ఆర్ | నేషనల్ కాంపేన్ ఆన్ దళిత్ హ్యుమన్ రైట్స్ | National Campaign on Dalit Human Rights |
| ఓబిఐ | ఓపెన్ బడ్జెట్స్ ఇండియా | Open Budgets India |
| పిఎంఎస్ | పదవ తరగతి తరవాత ఉపకార వేతనాలు | Post-Matric Scholarship |
| పిపిటి | పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ | Power Point Presentation |
| ఆర్ఇ | సవరించిన అంచనాలు | Revised Estimates |
| ఎస్ సి | షెడ్యూల్డ్ కులాలు | Scheduled Caste |
| ఎస్సిఎస్పి | షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక | Scheduled Caste Sub Plan |
| ఎస్టి | షెడ్యూల్డ్ జాతులు | Scheduled Tribe |
| టిఎన్ఏ | శిక్షణా అవసరాల అంచనా | Training Needs Assessment |
| టిఎస్పి | గిరిజన ఉప ప్రణాళిక | Tribal Sub Plan |

# I. పరిచయం

బడ్జెట్ అవగాహన పై శిక్షణ కార్యక్రమం నిర్వహించటానికి ఫెసిలిటేటర్లకు ఈ శిక్షణా మార్గదర్శిని ఒక వనరుగా, గైడ్ గా ఉపయోగపడుతుంది. కేంద్రం స్పాన్సర్ చేసిన పథకం (సిఎస్ఎస్) అయిన షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు పదవ తరగతి తరవాత ఉపకార వేతనాల (పిఎంఎస్-ఎస్సి) అవగాహన పై ఈ శిక్షణ కార్యక్రమం దృష్టి కేంద్రీకరిస్తుంది. మౌలిక బడ్జెటు అంశాలను, ప్రక్రియలను, సంస్థలను ఈ శిక్షణ కార్యక్రమం పరిచయం చేసి పిఎంఎస్-ఎస్సిని ఆ చట్రంలో ఉంచుతుంది. పిఎంఎస్-ఎస్సి పథకంలో ప్రణాళిక తయారీ, బడ్జెటింగ్, అమలు ప్రక్రియలను ఈ శిక్షణ వివరిస్తుంది; దీని బడ్జెట్ ట్రాకింగ్, విశ్లేషణ ఉంటాయి; షెడ్యూల్డ్ కులాల ఉప-ప్రణాళిక (ఎస్సిఎస్పి) విశ్లేషణ కూడా ఉంటుంది. చివరిగా, అడ్వకసీ కోసం ఈ జ్ఞానాన్ని ఎలా ఉపయోగించుకోవాలన్న దానిపై దృష్టి పెడుతుంది.

## ఉద్దేశం

రాష్ట్ర, జాతీయ స్థాయిలలో ప్రభుత్వ యంత్రాంగంతో ఉమ్మడిగా వ్యవహరించటం, అడ్వకసీ చేపట్టటం, పిఎంఎస్-ఎస్సి పథకం కింద పొందవలసినవి పొందటం, పథకం అమలు, వనరుల వినియోగంలో జవాబుదారీతనం ఉండేలా చూడటంలో శిక్షణలో పాల్గొంటున్న వాళ్లను బలోపేతం చేయటం ఈ శిక్షణ కార్యక్రమం ఉద్దేశం. ప్రత్యేకించి ఈ శిక్షణ కార్యక్రమం:

- బడ్జెట్ లోని సాధారణ పదాలు, సిద్ధాంతాలను, బడ్జెట్ తయారీ, ప్రణాళికా ప్రక్రియలను, దీనికి సంబంధించిన పత్రాలు, సంస్థలను శిక్షణ తీసుకునేవాళ్లు అర్థం చేసుకునేలా వాళ్ల సామర్థ్యాలను పెంపొందించటం;
- పిఎంఎస్-ఎస్సి బడ్జెట్ని గుర్తించటం, ట్రాక్ చేయడం, విశ్లేషించడంలోనూ, కేంద్ర ప్రభుత్వం నుంచి సేవలు అందించే స్థాయికి నిధుల జారీని ట్రాక్ చేయడంలోనూ సహాయం చెయ్యటం;
- పథకాన్ని మరింత మెరుగ్గా అమలుచేయటానికి అడ్వకసీని చేపట్టటంలో వారి సామర్థ్యాన్ని పెంచటం.

## శిక్షణ కార్యక్రమం ఎవరి కోసం ఉద్దేశించినది?

నేషనల్ క్యాంపేన్ ఫర్ దళిత్ హ్యూమన్ రైట్స్ (ఎన్సిడిహెచ్ఆర్)లో విద్యార్థి వాలంటీర్లుగా ఉన్న వాళ్ల కోసం ఈ శిక్షణ కార్యక్రమం ఉద్దేశించబడింది. పిఎంఎస్-ఎస్సితో సహా ఉన్నత విద్య, సంబంధిత ఇతర హక్కులు పొందటంలోనూ, ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకోవటంలో ఈ విద్యార్థులకు ఎన్సిడిహెచ్ఆర్ సహాయం చేస్తోంది, అంతే కాకుండా ప్రభుత్వ పథకాల అమలు తీరు, ప్రజా నిధులు సమకూర్చటంపై ఉమ్మడిగా అడ్వకసీలో పాల్గొనటంలో వాళ్ల సామర్థ్యాలను పెంపొందిస్తుంది.

## శిక్షణా కరదీపిక స్వరూపం

శిక్షణ కార్యక్రమం సెషన్లు నిర్వహించే ఫెసిలిటేటర్లకు వనరుగా ఈ మార్గదర్శిని ఉద్దేశించబడింది. శిక్షణ కార్యక్రమం స్వరూపాన్ని, షెడ్యూల్ని, శిక్షణలో నేర్చుకునే చట్రాన్ని, ప్రతి సెషన్కి వివరణాత్మక ప్రణాళిక, ఫెసిలిటేషన్ నోట్స్ని, శిక్షణ కార్యక్రమం ఉపయోగించిన క్విజ్లు, కృత్యాలు, అసైన్మెంట్లు, ఫీడ్బ్యాక్ ఫారాలు వంటి వనరులను, బడ్జెట్లపై మరింత అధ్యయనానికి కొన్ని వనరులను ఈ కరదీపిక తెలియచేస్తుంది.

## II. శిక్షణ కార్యక్రమం అంశాలు

| సెషన్ | సమయం | అంశం | బోధనా విధానంసెషన్ |
|---|---|---|---|
| 1: బడ్జెట్ మౌలికాంశాలు, బడ్జెట్ ట్రాకింగ్ | 2 గంటల 30 నిమిషాలు | బడ్జెట్ల ప్రాముఖ్యత<br>భారత దేశంలో ప్రభుత్వ బడ్జెట్లకు సంబంధించి మౌలిక పదాలు, అవగాహనలు<br>విద్యార్థి/ గృహ బడ్జెటుతో పోలిక<br>పిఎంఎస్-ఎస్సి కేటాయింపులపై కేంద్రీకరిస్తూ బడ్జెట్ కేటాయింపులు ట్రాకింగ్, విశ్లేషణ | అనుభవాలు పంచుకోవటం<br>ప్రెజెంటేషన్లు<br>బృంద అభ్యాసం<br>అనుబంధ వనరుల వర్చువల్ టూర్ (ఓబిఐ పోర్టల్) |
| సెషన్ 2: బడ్జెట్ల లోపలి విషయాలు – అంకెల వెనక | 2 గంటల 30 నిమిషాలు | కేంద్ర ప్రభుత్వ బడ్జెటు, ప్రణాళికా తయారీ ప్రక్రియలు, అందులోని పాత్రధారులు<br>పిఎంఎస్-ఎస్సి పథక రూపకల్పన, అమలు<br>పిఎంఎస్-ఎస్సి పథక డిజైన్, అమలు, బడ్జెటు ఖర్చులో అంశాలు బడ్జెటు విశ్లేషణ మరియు విధాన సంవాద అంశాలను గుర్తించటం | ప్రెజెంటేషన్లు<br>చిన్న వీడియోలు<br>బృంద చర్చ |
| సెషన్ 3: అందరినీ కలుపుకోటానికి బడ్జెటరీ వ్యూహాలు | 2 గంటల 30 నిమిషాలు | అందరినీ కలుపుకోటానికి బడ్జెటరీ వ్యూహాల అవలోకనం<br>SCSP యొక్క పరిణామం మరియు లక్షణాలు ఎస్సిఎస్పి విశ్లేషణ | ప్రెజెంటేషన్లు<br>బృంద కృత్యం |
| సెషన్ 4: జ్ఞానాన్ని కార్యాచరణలోకి మలుచుకోవటం | 2 గంటల 30 నిమిషాలు | అడ్వకసీకి చట్రం<br>అడ్వకసీకి చర్యలు<br>సామాజిక తనిఖీల పాత్ర<br>పి.ఎం.ఎస్ యొక్క అడ్వోకసి కోసం వ్యూహాలు | పంచుకోవటం<br>ప్రెజెంటేషన్లు<br>కేస్ స్టడీ<br>బృంద చర్చ |

# III. శిక్షణ కార్యక్రమంలో నేర్చుకునే చట్రం

- శిక్షణ పొందుతున్న వాళ్లకి ఆపాటికే ఉన్న అనుభవాన్ని, జ్ఞానాన్ని పెంచే విధంగా శిక్షణ కార్యక్రమం ప్రతి సెషన్ని రూపొందించాం. న్యాయ సంవాదం లో వాళ్లకి ఉపయోగపడే సాధారణ సిద్ధాంతాలను, ప్రత్యేక జ్ఞానాన్ని, నైపుణ్యాన్ని ఈ సెషన్లు వాళ్లకి అందచేస్తాయి.
- అనుభవాలు పంచుకోవటం, చర్చ, ప్రెజెంటేషన్లు, మూల్యాంకనాలు, కృత్యాల ద్వారా ప్రస్తుత జ్ఞానం, అనుభవాలకు సిద్ధాంత జ్ఞానం, సాంకేతిక నైపుణ్యాలను ప్రతి సెషన్ జోడిస్తుంది.
- ప్రతి సెషన్ ముగిసేసరికి బడ్జెట్లను ట్రాక్ చెయ్యడం, నిశితంగా అంచనా వెయ్యడం, ఒక పథకంలోని సమస్యలను గుర్తించడం, తన అడ్వకసీ ప్రయత్నాలను బలోపేతం చెయ్యటం వంటి వాటికి సంబంధించి ప్రతి ఒక్కరికి అవసరమైన జ్ఞానం, వ్యూహాలు, నైపుణ్యాలు ఏర్పడాలి.

| సెషన్ | ఇప్పటికే తెలిసినవి | సాధారణ అవగాహనలు | ప్రత్యేక జ్ఞానం, నైపుణ్యాలు |
|---|---|---|---|
| సెషన్ 1<br>బడ్జెట్ మౌలికాంశాలు | మీడియా ద్వారా, చదువుకోవడం ద్వారా బడ్జెట్ల గురించి మౌలిక అవగాహన; వ్యక్తిగత లేదా ఇంటి బడ్జెటు నిర్వహించిన అనుభవం<br>పిఎంఎస్-ఎస్సికి దరఖాస్తు చేసుకున్న అనుభవం | ప్రభుత్వ బడ్జెట్లకు పరిచయం: ముఖ్యమైన భావనలు, పదాలు | విస్తృత బడ్జెటులో పిఎంఎస్-ఎస్సి లాంటి పథకాలు ఎక్కడ ఉంటాయో అర్థం చేసుకోవటం<br>ఒక ప్రత్యేక పథకానికి (పిఎంఎస్-ఎస్సి) సంబంధించి బడ్జెటును గుర్తించటం, ట్రాక్ చేయటం |
| సెషన్ 2<br>బడ్జెట్ల లోపలి విషయాలు : అంకెల వెనక | ప్రభుత్వ సంస్థలు, అధికారుల గురించి అవగాహన<br>పిఎంఎస్-ఎస్సి, ఇతర అంశాలపై అడ్వకసీ అనుభవాలు | బడ్జెట్ ప్రక్రియలు, వ్యవస్థల పరిచయం, ప్రజలు పాల్గొనే అవకాశాలను గుర్తించటం.<br>బడ్జెట్ల సామర్థ్యాన్ని ప్రభావితం చేసే ప్రణాళిక తయారీ, నిధులు సమకూర్చే విధానం, చాలినన్ని వనరులు, నిధుల జారీ, నిధుల వినియోగం వంటి అంశాల వివరణ | మార్గదర్శక సూత్రాలను, నిధులు సమకూర్చే విధానాలు, సరిపడా నిధులు ఉన్నాయా, నిధుల వినియోగం, ఇతర అంశాలు వంటి వాటిని పరిశీలించటం ద్వారా పిఎంఎస్-ఎస్సి వంటి పథకాలకు బడ్జెట్ని అర్థం చేసుకోగలగాలి.<br>'న్యాయబద్ధత కొరకు సమస్యలను గుర్తించటం మరియు, కార్యాచరణను రూపొందించటం |

| సెషన్ | ఇప్పటికే తెలిసినవి | సాధారణ అవగాహనలు | ప్రత్యేక జ్ఞానం, నైపుణ్యాలు |
|---|---|---|---|
| సెషన్ 3<br>అందరినీ కలుపుకోటానికి బడ్జెటరీ వ్యూహాలు | 'దళిత బడ్జెట్'పై అవగాహన<br><br>దళిత ప్రజానీకానికి అడ్వకసీ అనుభవాలు | అందరినీ కలుపుకోటానికి బడ్జెటరీ వ్యూహాల వివరణ | దళితులకు బడ్జెటరీ వ్యూహాలను అర్థం చేసుకోవటం: షెడ్యూల్డ్ కులాల ఉప-ప్రణాళిక (ఎస్సిఎస్పి).<br>ఎస్సిఎస్పిని ఎలా విశ్లేషించాలో అర్థం చేసుకోవటం, న్యాయసంవాద అంశాలను గుర్తించటం |
| సెషన్ 4<br>జ్ఞానాన్ని కార్యాచరణలోకి మలుచుకోవటం | అడ్వకసీ అనుభవాలు | సాధారణ బడ్జెటుపై, ఎస్సిఎస్పి, పిఎంఎస్-ఎస్సిల కోసం బడ్జెట్ల ప్రక్రియపై అవగాహనను అడ్వకసీ కోసం ఎలా ఉపయోగించుకోవాలో అర్థం చేసుకోవటం | ఇంతకు ముందు సెషన్లలో గుర్తించిన అంశాలను పిఎంఎస్-ఎస్సి కోసం అడ్వకసీకి ఎలా ఉపయోగించాలో తెలుసుకోవటం<br>అడ్వకసీకి కార్యాచారణ వ్యూహాలను గుర్తించటం |

ఫెసిలిటేటర్లకు నోట్

పిఎంఎస్-ఎస్సిపై బడ్జెట్ అవగాహణ కి సంబంధించిన విషయాన్ని నాలుగు సెషన్లలో పొందు పరిచాం, ఒక్కొక్క సెషన్ రెండున్నర గంటలు ఉంటుంది. అవసరాన్ని బట్టి ఫెసిలిటేటర్ ఈ సెషన్లను కుదించవచ్చు, మార్చుకోవచ్చు.

పై చట్రంలో పేర్కొన్న అంశాలు సూచనప్రాయమైనవి. శిక్షణకు వచ్చిన వాళ్లు, బోధన సామగ్రిని దృష్టిలో పెట్టుకుని ఫెసిలిటేటర్లు నిర్ణయం తీసుకోవచ్చు.

# IV. ఏర్పాట్లు, అమలు

ఆన్లైన్ నిర్వహించే శిక్షణ కార్యక్రమం కోసం ఈ మార్గదర్శినిని రూపొందించాం. అయితే, వీటిల్లో చాలావరకు భౌతికంగా నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి కూడా ఉపయోగించుకోవచ్చు.

## శిక్షణా అవసరాల అంచనా

శిక్షణకు వచ్చేవాళ్ల అవసరాలు, సామర్థ్యాలు తెలుసుకోటానికి ముందుగా శిక్షణా అవసరాల అంచనా (టిఎన్ఏ) చేపట్టవచ్చు. దీని వల్ల శిక్షణకు వచ్చేవాళ్ల అవసరాలకు అనుగుణంగా శిక్షణ కార్యక్రమాన్ని ఫెసిలిటేటర్ మార్చుకోగలుగుతారు. బడ్జెట్లు, న్యాయసంవాదం, సంబంధిత సంక్షేమ పథకాలు, సంబంధిత ఇతర అంశాలపై శిక్షణకు వచ్చేవాళ్లకు ఏం తెలుసో, ఈ శిక్షణ కార్యక్రమం నుంచి వాళ్లు ఏం ఆశిస్తున్నారో అర్థం చేసుకోటానికి ఒక చిన్న ప్రశ్నా పత్రం ద్వారా టిఎన్ఏ చేపట్టవచ్చు. ఈ ప్రశ్నా పత్రాన్ని పత్రాన్ని గూగుల్ ఫారం ద్వారా గాని లేదా కాగితం మీద కాని నింపమని అడగవచ్చు.

## సెషన్ల నిర్వహణ

- ఈ సెషన్లను జూమ్ లేదా గూగుల్ మీట్ వంటి వర్చువల్ ప్లాట్ఫారం మీద నిర్వహిస్తారు.
- శిక్షణ కార్యక్రమం ఆరంభంలోనే (జూమ్, గూగుల్ మీట్ వంటి) వర్చువల్ ప్లాట్ఫారంల మౌలిక అంశాలను, సెషన్ జరుగుతున్నప్పుడు పాటించవలసిన పద్ధతులను స్పష్టంగా తెలియచెయ్యాలి.
- వర్చువల్ మీటింగ్కి ఒకరి కంటే ఎక్కువ హోస్ట్ ఉండటం మంచిది. ఫెసిలిటేటర్గా లేని హోస్ట్ సమావేశంలోకి అనుమతినివ్వటం, అవసరాన్ని బట్టి శిక్షణార్థుల మైక్ని ఆన్, ఆఫ్ చెయ్యడం, సెషన్ మధ్యలో ఏమైనా ఇబ్బందులుంటే పరిష్కరించటం వంటి పనులు చేపట్టవచ్చు.
- సెషన్ని రికార్డు చెయ్యటానికి శిక్షణార్థుల అనుమతి తీసుకోవటం తప్పనిసరి. శిక్షణార్థులు సమావేశంలోకి వచ్చేటప్పుడే వాళ్ల అనుమతిని జూమ్ వంటి ప్లాట్ఫారంలు అడుగుతాయి.

శిక్షణ కార్యక్రమం చర్చల కోసం (జూమ్ వంటి) వర్చువల్ ప్లాట్ఫారంల మౌలిక అంశాలను ఉపయోగించవచ్చు. ఉదాహరణకు, అవును/ కాదు అనే ప్రశ్నలకు 'అవును' అయితే వీడియోను ఆన్ చెయ్యమని, 'కాదు' అయితే ఆఫ్ చెయ్యమని శిక్షణార్థులకు చెప్పవచ్చు.

## అంచనాలు/క్విజ్లు

శిక్షణ కార్యక్రమంలో క్విజ్లు ఎక్కువగా వాడతారు. శిక్షణార్థులకు వీలుగా ఉండేటట్టు క్విజ్లను అనేక రకాలుగా నిర్వహించవచ్చు. కొన్నింటిని ఇక్కడ పేర్కొన్నాం:

- **ఇంటరాక్టివ్ సాఫ్ట్వేర్:** క్విజ్లు నిర్వహించటానికి మెంటిమీటర్ లాంటి సాఫ్ట్వేర్ని ఉపయోగించవచ్చు. సమాధానాలను

ఎప్పటికప్పుడు ఫెసిలిటేటర్ చూడగలగటం దీంట్లో ఉన్న సౌలభ్యం. దీనికి శిక్షణార్థులు menti.comకి వెళ్లి, ఒక కోడ్, ముద్దు పేరు ఇచ్చి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి. 5 క్విజ్ ప్రశ్నలు, 2 ఇతర ప్రశ్నల వరకు ఇది ఉచితం. అంతకు మించిన ప్రశ్నలకు దీనిని కొనుగోలు చెయ్యాలి.

- **వర్చువల్ ప్లాట్ఫారాల మీద పోలింగ్ ఫీచర్లు:** జూమ్ వంటి వర్చువల్ ప్లాట్ఫారాలను కొనుగోలు చేసినప్పుడు పోలింగ్ ఫీచర్లు కూడా ఉంటాయి. సమావేశానికి ముందు హోస్ట్ పోల్ని రూపొందించవచ్చు (పోల్స్లో 'యాడ్' అన్న ఆప్షన్ ఉంటుంది), సమావేశ సమయంలో వాటిని నిర్వహించవచ్చు. ఎవరు, ఏ సమాధానం ఇచ్చారన్నది తరవాత హోస్ట్ చూడవచ్చు. గూగుల్ మీట్లో గూగుల్ ఎంటర్ప్రైజ్ ఖాతాదారలకు పోలింగ్ ఫీచర్ అందుబాటులో ఉంటుంది. క్విజ్ నిర్వహిస్తున్న సమయంలో అదే ప్లాట్ఫారం మీద ఉండే వీలుని ఈ ఫీచర్లు కల్పిస్తాయి.
- **స్క్రీన్ మీద పంచుకునే స్లైడ్లు:** క్విజ్జులు నిర్వహించటానికి ఇది అన్నింటికంటే తేలికైన పద్ధతి. ప్రశ్నలను స్లైడ్లో చూపించవచ్చు. సమాధానాన్ని శిక్షణార్థులు నోటితో చెప్పవచ్చు లేదా చాట్ ద్వారా పంపించవచ్చు.
- **గూగుల్ ఫారాలు:** సెషన్ల ముందు లేదా తరవాత చేపట్టే మూల్యాంకనాలు లేదా క్విజ్జులకు వీటిని ఉపయోగించవచ్చు. శిక్షణార్థులు వాళ్లకి అనువైన సమయంలో వీటిని నింపవచ్చు.

క్విజ్ కి ఉపయోగిస్తున్న ఫార్మాట్కి సంబంధించి మౌలిక సూచనలను శిక్షణ కార్యక్రమం ఆరంభంలోనే ఇవ్వవచ్చు. సాంకేతిక కారణాల వల్ల ఏ ఫార్మాటు పనిచెయ్యకపోయినా, లేక ఎంచుకున్న ప్లాట్ఫారంపై శిక్షణార్థులు సమాధానాలు ఇవ్వలేకపోయినా వాట్సాప్ ద్వారా సమాధానాలను పంపించమని అడగండి.

ప్రతి సెషన్కి నమూనా ప్రశ్నలను అనుబంధం 1లో ఇచ్చాం.

## బృంద పని

శిక్షణ కార్యక్రమం లోని కొన్ని సెషన్లలో బృంద పని అవసరం అవుతుంది. దీనికి ఈ కింది అవకాశాలను పరిశీలించవచ్చు:

- **వర్చువల్ ప్లాట్ఫారాలలో బ్రేక్ఔట్ సెషన్లు:** ఉదాహరణకు జూమ్లో బ్రేక్ ఔట్ సెషన్లు నిర్వహించవచ్చు, వాటికి ఆహ్వానాన్ని బృందాలకు ముందుగానే పంపించవచ్చు.
- **వర్చువల్ ప్లాట్ఫారాలలో ప్రత్యేక సెషన్లు:** బ్రేక్ ఔట్ సెషన్ ఫీచర్ అందుబాటులో లేకపోతే ప్రతి బృందానికి వేరు వేరు జూమ్ లేదా గూగుల్ మీట్ సెషన్లు ఏర్పాటు చేసి వాటికి ముందుగానే లింకులు పంపించాలి.
- **వాట్సాప్ బృందాలు:** తక్కువ సభ్యులతో బృందాలను వాట్సాప్లో సృష్టించవచ్చు, ఇక్కడ వాళ్లు పని/ అభ్యాసం గురించి చర్చించుకోవచ్చు, నోట్స్ పంపుకోవచ్చు. అయితే, ఈ బృందాలలో సరైన చర్చలకు చక్కని అవకాశాలు ఉండవు.

## సెషన్ల మధ్య కమ్యూనికేషన్

- సెషన్ మధ్య ప్రశ్న అడగటానికి లేదా సమాధానం చెప్పటానికి జూమ్లో ఎత్తిన చెయ్యి గుర్తుని (ఇతర ప్లాట్ఫారాలలో ఇలాంటి ఫీచర్నే ) శిక్షణార్థులు ఉపయోగించవచ్చు.

## సెషన్ల బయట శిక్షణార్థులతో కమ్యునికేషన్

- **శిక్షణ కార్యక్రమానికి ముందు:** రీడింగ్ మెటీరియల్, కృత్యాలకు సంబంధించిన సూచనలు, లేదా సమాచారం సేకరించమని శిక్షణార్థులతో శిక్షణ కార్యక్రమానికి ముందు కమ్యునికేట్ చేయాల్సి ఉండవచ్చు. దీని కోసం వాళ్ల మెలింగ్ జాబితా తయారు చేసుకోవాలి. లేదా కోఆర్డినేటర్కి ఈ సమాచారం పంపించి, శిక్షణార్థులకు పంపించమని వాళ్లకి చెప్పవచ్చు.
- **సాధారణ సమన్వయం:** తొలి కమ్యునికేషన్ తరవాత తరవాత కమ్యునికేషన్ కోసం శిక్షణార్థుల ఫోన్ నంబర్లు, ఈ-మేల్ ఐడిలు ఉంటే బాగుంటుంది. సెషన్ల మధ్య కమ్యునికేషన్ కోసం ఈ-మేల్ ద్వారా సమాచారం పంపించటం సమస్య అయితే ఇందు కోసం వాట్సాప్ బృందాన్ని సృష్టించవచ్చు.
- **సెషన్ల తరవాత,** సెషన్లకు సంబంధించిన ఇంటి పనిని చేసి శిక్షణార్థులు చేసి పంపించాల్సిన అవసరం రావచ్చు, లేదా ఫీడ్బ్యాక్ ఇవ్వాల్సి రావచ్చు. దీనిని వాట్సాప్, ఈ-మేల్, లేదా కోఆర్డినేటర్లు/ రిసోర్స్ వ్యక్తుల ద్వారా అందించవచ్చు. మెంటిమీటర్/ గూగుల్ ఫారం ఉపయోగించి కూడా ఫీడ్బ్యాక్ ఇవ్వవచ్చు.

ఎమోజీ ఆధారిత స్పందనలను తీసుకోవటం ఫీడ్బ్యాక్ తీసుకోడానికి తేలికైన విధానం. స్పందన పత్రాలను సంతోష ముఖం ☺, విచార ముఖం ☹ , లేదా ఏదీ కాని ముఖం 😐 ఎమోటికాన్స్తో రూపొందించవచ్చు. శిక్షణ నచ్చితే, నచ్చకపోతే, పరవా లేదు అనుకుంటే వీటిల్లోంచి ఒకటి ఎంచుకోమని చెప్పవచ్చు.

# V. ఫెసిలిటేషన్కి సాధారణ సూచనలు

- ప్రతి సెషన్ ఆరంభంలో పాటించవలసిన నియమాలను చెప్పండి.
- విషయంలోకి వెళ్లటానికి ముందు పరిచయాలు, లేదా ఐస్-బ్రేకర్ చేయించండి.
- సెషన్ నుంచి ఆశిస్తున్నదాంట్లో ఏకీభావం సాధించటానికి చిన్న చర్చతో మొదలుపెట్టండి. అలాగే అంతకు ముందు సెషన్లో నేర్చుకున్న దానిని క్లుప్తంగా పునశ్చరణ చేయండి.
- ఒక ప్రెజెంటేషన్కి అనుకున్న దానికంటే ఎక్కువ సమయం పడుతుంటే, ఆగి, శిక్షణార్థులతో సరి చూసుకోండి.
- ప్రతి సెషన్లో అందరూ బాగా పాల్గొనాలంటే ప్రెజెంటేషన్, చర్చ/ బృంద కృత్యం వంటి వాటి మధ్య సమతౌల్యం ఉండాలి.
- క్విజ్లో శిక్షణార్థులందరూ సమాధానం ఇచ్చేలా ప్రోత్సహించండి; నోటితో సమాధానం చెప్పమని కనీసం కొంత మందినైనా ప్రోత్సహించండి, మిగిలిన వాళ్లు చాట్ బక్సులో సమాధానం ఇవ్వవచ్చు.
- ప్రతి సెషన్ చివరలో శిక్షణార్థుల నుండి ప్రశ్నలు, సూచనలు తీసుకోండి.

## చెయ్యవలసినవి

- మార్పులకు సిద్ధంగా ఉండండి. శిక్షణార్థుల అవసరాన్ని బట్టి సమయ పట్టిక మారవచ్చు.
- ఒక అంశం/ అభ్యాసానికి శిక్షణార్థులకు మరింత సమయం అవసరం అయితే అందుకు అనుమతించండి.
- శిక్షణార్థుల స్థానిక జ్ఞానాన్ని, జీవితానుభవాలను గౌరవించండి.
- అన్ని వనరులు (క్విజ్జులు, అభ్యాస పత్రాలు, ఫీడ్బ్యాక్ ఫారాలు) అందుబాటులో ఉండేటట్టు ముందుగానే చూసుకోండి.

## చెయ్యగూడనివి

- చర్చ మొత్తంలో ఒక వ్యక్తే ఎక్కువ సమయం తీసుకోనివ్వవద్దు.
- శిక్షణార్థుల కంటే ఎక్కువ మాట్లాడవద్దు – శిక్షణార్థుల మధ్య సాధ్యమైనంత చర్చను ప్రోత్సహించండి.
- స్లైడ్లను చూసి చదవవద్దు – ముందుగానే తయారయ్యి మీ సెషన్ ఆకట్టుకునే లాగా ఉండాలి.

# VI. సెషన్ ప్రణాళికలు

సెషన్ 1
బడ్జెట్ మౌలికాంశాలు, బడ్జెట్ ట్రాకింగ్

సెషన్ 2
బడ్జెట్ల లోపలి విషయాలు – అంకెల వెనక

సెషన్ 3
అందరినీ కలుపుకోటానికి బడ్జెటరీ వ్యూహాలు

సెషన్ 4
జ్ఞానాన్ని కార్యాచరణలోకి మలుచుకోవటం

## సెషన్ 1: బడ్జెట్ మౌలికాంశాలు, బడ్జెట్ ట్రాకింగ్

**ఉద్దేశం**

- శిక్షణార్థులకు ఉన్న జ్ఞానాన్ని పెంచుతూ ప్రభుత్వ బడ్జెట్లకు సంబంధించిన మౌలిక విషయాలపై అవగాహన కల్పించటం.
- షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల చదువుకు సంబంధించి ప్రధాన పథకమైన పదవతరగతి తరవాత ఉపకార వేతనాల పథకానికి సంబంధించిన బడ్జెట్లను గుర్తించటానికి, ట్రాక్ చెయ్యటానికి సంబంధించిన ప్రక్రియల గురించి శిక్షణార్థులకు పరిచయం చెయ్యటం.

**ఆశించిన ఫలితాలు**

ఈ సెషన్ ముగిసేసరికి, శిక్షణార్థులు:

- బడ్జెట్ల ప్రాముఖ్యత; వాటి పదజాలం, సిద్ధాంతాలు, ఉద్దేశాల గురించి విశాల అవగాహన ఏర్పరచుకుంటారు;
- పిఎంఎస్-ఎస్సి మీద, దాని ఉద్దేశాలు, విస్తృతి, అంశాల మీద స్పష్టత పొందుతారు;
- ప్రభుత్వ బడ్జెట్లు, ప్రత్యేకించి పిఎంఎస్-ఎస్సి బడ్జెట్ను గుర్తించి, ట్రాక్ చెయ్యటం నేర్చుకుంటారు.

**సెషన్ నిర్వహణ**

| | |
|---|---|
| స్వాగత వాక్యాలు, పరిచయాలు | 10 నిమిషాలు |
| వ్యక్తిగత బడ్జెటు చేయటం | 30 నిమిషాలు |
| బడ్జెట్ మౌలికాంశాల మీద ప్రెజెంటేషన్, క్విజ్ | 40 నిమిషాలు |
| విరామం | 10 నిమిషాలు |
| బడ్జెట్ ట్రాకింగ్, విశ్లేషణ మీద ప్రెజెంటేషన్, అభ్యాసం | 45 నిమిషాలు |
| చర్చ | 15 నిమిషాలు |

**కావలసిన వనరులు/ వస్తువులు**

- ముందుగా తయారు చేసుకున్న క్విజ్
- బడ్జెట్ లెక్కించటంపై బృంద అభ్యాసానికి బ్లాంక్ టెంప్లేట్;
- మూడు పవర్-పాయింట్ ప్రెజెంటేషన్లు
- ముఖ్యమైన బడ్జెట్ పదాలపై హ్యాండౌట్ (మొదటి సెషన్ పూర్తయిన తరవాత శిక్షణార్థులకు మేల్ ద్వారా లేదా వాట్సాప్ ద్వారా పంపించాలి)
- ఇంటి వద్ద చేసే పని

## సెషన్ 1 కి ఫెసిలిటేషన్ నోట్స్

**పరిచయం**

- శిక్షణకు వచ్చిన వాళ్లను స్వాగతించి మొత్తం శిక్షణ కార్యక్రమం ఉద్దేశాలను, ఈ సెషన్ ఉద్దేశాలను వివరించండి.
- ఆన్లైన్ ప్లాట్ఫారంకి సంబంధించిన వివిధ అంశాలపై పరిచయ స్లైడ్స్ చూపించండి.
- ఆ తరవాత శిక్షణార్థులను తమను తాము పరిచయం చేసుకోమని చెప్పండి.
- ఈ శిక్షణ నుంచి శిక్షణార్థులు ఏం ఆశిస్తున్నారో అడగండి. శిక్షణార్థులు అడిగిన వాటిల్లో సాధ్యమైతే కొన్నింటిని తరవాత సెషన్లలో చేపట్టవచ్చు.

**వ్యక్తిగత బడ్జెట్ అభ్యాసం**

- సూచనలు ఉన్న స్లైడ్ని స్క్రీన్ మీద చూపించండి
- నియమాలను వివరించిన తరవాత (శిక్షణార్థుల సంఖ్యను బట్టి) 4-5 సభ్యులతో చిన్న బృందాలుగా చేసి వేరు వేరు జూమ్ కాన్ఫరెన్స్ గదులలోకి ఆహ్వానించండి. (ఫెసిలిటేట్ చెయ్యటానికి ప్రతి బృందానికి ఒక ఫెసిలిటేటర్ ఉండాలి).
- తమ స్క్రీన్ మీద ప్రతి ఫెసిలిటేటర్ ఒక గూగుల్ డాక్యుమెంట్ ప్రొజెక్ట్ చేసి తమ వ్యక్తిగత బడ్జెటులో ఏ పద్దులు పెడతారో, వాటికి ఎంత డబ్బు కేటాయిస్తారో శిక్షణార్థులను అడగాలి.

- గూగుల్ డాక్యుమెంట్లో ప్రతి ఒక్కరు నమోదు చేయడానికి ఒక ఏకాభిప్రాయానికి రావాలని బృందానికి చెప్పండి.
- చిన్న బృందాలన్నింటినీ మళ్లీ పెద్ద బృందంలో కలపండి. తమ బృందంలో బడ్జెట్ను ఏలా చేశారో ప్రతి బృందం నుంచి ఒకరిని చెప్పమనండి.
- ఈ ప్రెజెంటేషన్ల నుంచి వచ్చే ముఖ్యమైన అంశాలను, సవాళ్లను చివరలో 5 నిమిషాలలో క్రోడీకరించండి. విద్యార్థి, కుటుంబ, ప్రభుత్వ బడ్జెట్ల మధ్య పోలికలు, తేడాలు కూడా ఎత్తి చూపండి.

**ఐస్ బ్రేకర్**

శిక్షణార్థులను పేరు చెప్పమనటం కాకుండా వాళ్ల ముఖ్య లక్షణాలకు బాగా దగ్గరగా ఉండే పక్షి లేదా జంతువు పేరును ఆలోచించుకోమనండి. శిక్షణార్థులను వచ్చి తాము ఎంచుకున్న జంతువు లేదా పక్షి పేరు చెప్పి, దానిని ఎందుకు ఎంచుకున్నారో బృందానికి చెప్పమని ఫెసిలిటేటర్ అడగాలి. అవసరమైతే ముందుగా ఫెసిలిటేటర్ చెప్పి దీనిని ప్రారంభించాలి.

**బడ్జెట్ మౌలికాంశాల ప్రెజెంటేషన్**

- చర్చకు అవకాశం ఇస్తూ, ఏమైనా ప్రశ్నలుంటే సమాధానమిస్తూ స్లైడ్లను ప్రెజెంట్ చేయండి
- ప్రెజెంటేషన్ తరవాత దానిలోని అంశాల ఆధారంగా 6-7 ప్రశ్నలతో ఒక క్విజ్ నిర్వహించండి.
- క్విజ్ తరవాత బడ్జెట్ ట్రాకింగ్, విశ్లేషణ ప్రెజెంటేషన్లోకి వెళ్లండి.

**బడ్జెట్ ట్రాకింగ్, విశ్లేషణపై ప్రెజెంటేషన్, పిఎంఎస్-ఎస్పై అభ్యాసం**

- బడ్జెట్ విశ్లేషణలో రకాలు, బడ్జెట్లను కనుగొనటం, బడ్జెట్ పత్రాలను చదవటంపై స్లైడ్లు చూపించండి. బడ్జెట్ అంచనాలు, సవరించిన అంచనాలు, వాస్తవిక ఖర్చు అన్న వాటి అర్థాల గురించి చర్చించండి.
- పిఎంఎస్-ఎస్స్ కింద కేటాయింపులను నింపటానికి శిక్షణార్థులకు ఖాళీ టెంప్లేట్లు ఇవ్వండి, చివరి రెండు సంవత్సరాలలో కేటాయింపులలో మార్పును శాతంలో పేర్కొనమనండి.
- ఈ అభ్యాసానికి పెద్ద బృందాన్ని (4-5 సభ్యులతో) చిన్న బృందాలుగా విభజించి, వేరు వేరు జూమ్ సమావేశ గదులలో కూర్చోమనాలి, ఒక్కొక్క బృందానికి ఒక ఫెసిలిటేటర్ ఉండాలి. www.indiabudget.gov.in కి వెళ్లి దీనికి అవసరమైన పత్రాలను చూసి టెంప్లేట్ని 20 నిమిషాలలో నింపమని ప్రతి బృందానికి చెప్పాలి.
- 20 నిమిషాల తరవాత నింపిన టెంప్లేట్లను ఫెసిలిటేటర్కి తిరిగి ఇవ్వాలి. ఇలా నింపిన టెంప్లేట్లను శిక్షణా నివేదికను తయారు చెయ్యటానికి వర్క్ షీట్స్ గా ఉపయోగించవచ్చు.
- ఈ పనిలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయేమో చర్చించండి; పిఎంఎస్-ఎస్స్కి బడ్జెట్ ధోరణులను ఎలా వ్యాఖ్యానించాలో చర్చించండి.

**చర్చ, ముగింపు**

- ప్రశ్నలు ఉంటే అడగమని, సెషన్పై ఫీడ్బ్యాక్ ఇవ్వమని, అభ్యాసం చెయ్యడంలో సమస్యలు ఉంటే చెప్పమని శిక్షణార్థులను అడగండి.

- దీని తరవాత శిక్షణార్థులు ఇంటివద్ద చెయ్యవలసిన పని ఇవ్వటానికి సిద్ధంగా ఉండండి.

**సెషన్ కృత్యాలు**

- విద్యార్థి/ ఇంటి బడ్జెట్పై అనుభవాలు పంచుకోవటం
- కేంద్ర బడ్జెట్ పత్రాల నుంచి పిఎంఎస్-ఎస్సి బడ్జెట్ (సా.న్యా.సా. మంత్రిత్వ శాఖ బడ్జెట్) ట్రాకింగ్ చేయటంపై బృంద కృత్యం
- క్విజ్

**కీలక సందేశాలు**

- ప్రభుత్వ బడ్జెట్లో రెండు పార్శ్వాలు ఉంటాయి, వ్యయ బడ్జెటు, ఆదాయాల బడ్జెటు.
- ప్రతి కేంద్ర బడ్జెట్ పత్రాలలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి బడ్జెటు అంచనాలు, గత ఆర్థిక సంవత్సరానికి బడ్జెటు, సవరించిన అంచనాలు, రెండు సంవత్సరాల క్రితం చేసిన వాస్తవ ఖర్చు ఉంటాయి.
- (పిఎంఎస్-ఎస్సి వంటి) పథకాలకు బడ్జెటులను సంబంధిత మంత్రిత్వ శాఖ/ శాఖకి చెందిన డీటేల్డ్ డిమాండ్ ఫర్ గ్రాంట్స్లో చూడవచ్చు, వివిధ సంవత్సరాల బడ్జెటులను చూస్తే ముఖ్యమైన ధోరణులు తెలుస్తాయి.
- బలహీన బృందాల సంక్షేమానికి ప్రభుత్వాన్ని బాధ్యులుగా చెయ్యటానికి బడ్జెట్ల ట్రాకింగ్, విశ్లేషణ ముఖ్యమైనవి.

## సెషన్ 2: బడ్జెట్ల లోపలి విషయాలు – అంకెల వెనక

**ఉద్దేశం**

- ప్రభుత్వ బడ్జెట్లు తయారు చేసే విధానం, అమలు, ఆడిటింగ్ గురించి, బడ్జెట్లు రూపొందించటంలోనూ, నిధుల జారీలోనూ పాల్గొనే సంస్థల గురించి శిక్షణార్థులకు తెలియచెయ్యటం. న్యాయసంవాద పరిధిని, వేదికలను నిర్ణయించటంలో బడ్జెట్ ప్రక్రియలను అర్థం చేసుకోవటం సహాయపడుతుంది.
- పిఎంఎస్-ఎస్సి ప్రణాళిక తయారీ, బడ్జెటింగ్లోని ప్రక్రియలు, సంస్థల గురించి చర్చించటం. దీనివల్ల పథకం అమలులోని సమస్యలను గుర్తించవచ్చు, న్యాయసంవాద అంశాలను రూపొందించుకోవచ్చు.

**ఆశించిన ఫలితాలు**

సెషన్ ముగిసేసరికి శిక్షణార్థులు –

- బడ్జెట్ తయారు చేయటానికి పట్టే సమయం, బడ్జెట్ల తయారీ, అమలులోని ప్రక్రియల గురించి ఒక విశాల అవగాహన ఏర్పరుచుకుంటారు
- బడ్జెట్ ప్రక్రియలలోని పాత్రధారులను, బడ్జెట్ చక్రంలోని వివిధ దశలలో న్యాయసంవాద అవకాశాలను తెలుసుకుంటారు
- పిఎంఎస్-ఎస్సిపై దృష్టి కేంద్రీకరించి బడ్జెట్ల సాఫల్యతను నిర్ణయించే నిధులు సమకూర్చే విధానం, సరిపడా వనరులు, నిధుల వినియోగం, ఇతర అంశాల గురించి బాగా తెలుసుకోవటం
- న్యాయసంవాదం రకు సమస్యలను మరియు, సంబంధిత పాత్రధారులను గుర్తించటం.

**సెషన్ నిర్వహణ**

| | |
|---|---|
| క్విజ్ ద్వారా పునశ్చరణ, పునరావలోకనం | 10 నిమిషాలు |
| పరిచయం | 5 నిమిషాలు |
| బడ్జెట్ ప్రక్రియలు, పాత్రధారులపై ప్రెజెంటేషన్, క్విజ్ | 45 నిమిషాలు |
| విరామం | 10 నిమిషాలు |
| పిఎంఎస్-ఎస్సి కింద బడ్జెట్ తయారీ, అమలుపై ప్రెజెంటేషన్, క్విజ్ | 55 నిమిషాలు |
| చర్చ, ప్రశ్నలు & సమాధానాలు | 20 నిమిషాలు |
| ఫీడ్బ్యాక్ | 5 నిమిషాలు |

**కావలసిన వనరులు/ వస్తువులు**

- గత సెషన్ పునరావలోకనానికి క్విజ్
- 2 ప్రెజెంటేషన్లు (బడ్జెట్ ప్రక్రియలు, వ్యవస్థలు, పిఎంఎస్-ఎస్సి బడ్జెట్ అమలు), ఈ రెండింటికీ క్విజ్లు
- ఫీడ్బ్యాక్ ఫారం

## సెషన్ 2కి ఫెసిలిటేషన్ నోట్స్

చిన్న విరామంతో సెషన్ని రెండు భాగాలుగా చెయ్యాలి.

**పరిచయం, పునరావలోకనం**

- అందరినీ తిరిగి ఆహ్వానిస్తూ, పలకరిస్తూ మాడ్యూల్ పరిచయంతో సెషన్ మొదలుపెట్టండి.
- గత సెషన్ని క్లుప్తంగా పునరావలోకనం చెయ్యండి, గత సెషన్ ఆధారంగా చిన్న క్విజ్ ఇచ్చి శిక్షణార్థులను పరీక్షించండి.

**బడ్జెట్ ప్రక్రియలు, పాత్రధారులపై ప్రెజెంటేషన్**

- బడ్జెట్ చక్రంలోని నాలుగు దశలపై వీడియో చూపించిన తరవాత తేలిక మాటల్లో దానిని వివరించండి
- బడ్జెట్ని ఎలా తయారు చేస్తారు, అందులో పాల్గొనే సంస్థలు, కాల పట్టికకి సంబంధించిన స్లైడ్లను చూపించండి. ఈ క్రమంలో న్యాయసంవాదానికి గల అవకాశాలను ప్రత్యేకంగా చూపించండి.
- బడ్జెట్ని ప్రభావితం చెయ్యగల పాత్రధారులను, వారి పాత్రను తెలియచేసే స్లైడ్లను చూపించండి.
- ప్రెజెంటేషన్ తరవాత దాని ఆధారంగా 6-7 ప్రశ్నలతో క్విజ్ పెట్టండి. క్విజ్లోని ప్రశ్నలు వివిధ రూపాలలో ఉండవచ్చు, ఉదాహరణకు తప్పా, ఒప్పా, పలు సమాధానాల నుంచి సరైనది ఎన్నుకోవటం, మొదలైనవి.
- 10 నిమిషాల విరామం.

**పిఎంఎస్-ఎస్సి పథకానికి బడ్జెట్ తయారీ, అమలుపై ప్రెజెంటేషన్**

- పిఎంఎస్-ఎస్సి కింద బడ్జెట్ తయారీ, నిధులు సమకూర్చటంలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల వాటా, నిధుల జారీ గురించి, వాటిల్లోని సమస్యల గురించి స్లైడ్లు చూపించండి. సమస్యలకు సంబంధించిన స్లైడ్లు చూపించటానికి ముందు సమస్యలను గుర్తించమని శిక్షణార్థులను ప్రోత్సహించండి.

- బడ్జెట్ల ప్రభావశీలతపై వ్యాఖ్యానించటానికి స్లైడ్లను చూపించండి. బడ్జెట్ ట్రాకింగ్పై ఇంతకు ముందు సెషన్లో చెప్పినదానిని శిక్షణార్థులకు గుర్తు చేయండి. ఈ రెండింటికీ మధ్య సంబంధాన్ని చూపించండి.

- ఇతర అంశాలపైనా, మనం చెయ్యవలసిన దానిపైనా స్లైడ్లు చూపించండి. శిక్షణార్థులు స్వయంగా ఎదుర్కొన్న సమస్యలతో వీటిని సమన్వయం చేయండి.

- ప్రెజెంటేషన్ తరవాత దాని ఆధారంగా 6-7 ప్రశ్నలతో క్విజ్ పెట్టండి.

**చర్చ, ప్ర & స**

- తమ సందేహాలను తీర్చుకోటానికి, ప్రశ్నలు అడగటానికి శిక్షణార్థులను ప్రోత్సహించండి.

**ముగింపు**

- సెషన్లోని కీలక సందేశాలను చర్చించండి.

- ఎమోజీ ఆధారిత ప్రతిస్పందన ఫారం ఉపయోగించి ఆ క్షణంలో శిక్షణార్థుల ఫీడ్బ్యాక్ని తీసుకోండి.

- వివరణాత్మక ఫీడ్బ్యాక్ కోసం శిక్షణార్థులకు ఫీడ్బ్యాక్ ఫారం ఇవ్వండి

**సెషన్ కృత్యాలు**

- పునరావలోకన క్విజ్, ప్రతి ప్రెజెంటేషన్కి క్విజ్

- చర్చ

**కీలక సందేశాలు**

- బడ్జెట్ చక్రంలో నాలుగు దశలు ఉంటాయి – తయారీ, ఆమోదం (చట్టం చేయటం), అమలు, ఆడిట్.

- బడ్జెట్ తయారీలో వివిధ సంస్థలు/ పాత్రధారులు ఉంటారు, న్యాయసంవాద కోసం మనం వారిని కలవవచ్చు.

- బడ్జెట్ తయారీ, నిధులు సమకూర్చే విధానం, నిధుల జారీ వంటి వాటిలోని అంశాలు బడ్జెట్ అమలు తీరును ప్రభావితం చేస్తాయి.

- పిఎంఎస్-ఎస్సి పథకానికి బడ్జెటును అమలు చేసే మంత్రిత్వ శాఖకి ఉన్న వనరులు ప్రభావితం చేస్తాయి

- కాలక్రమంలో వస్తున్న మార్పులు, నిధులు సరిపడా ఉన్నాయా, వాటి వినియోగ స్థాయి, సమయం వంటివాటి దృష్ట్యా బడ్జెట్లను విశ్లేషించవచ్చు.

# సెషన్ 3: అందరినీ కలుపుకోటానికి బడ్జెటరీ వ్యూహాలు

**ఉద్దేశం**

- అందరినీ కలుపుకోటానికి బడ్జెటరీ వ్యూహాల ఆవశ్యకత గురించి, భారత దేశంలోని ఇటువంటి ప్రధాన వ్యూహాల గురించి శిక్షణార్థులతో పంచుకోవటం
- ఎస్సిఎస్పి/ టిఎస్పి చరిత్ర, పరిణామం గురించి వివరించటం; ఎస్సిఎస్పి మార్గదర్శకాలు, అంశాలు, సమస్యల గురించి చర్చించటం
- ఎస్సిఎస్పిలో కేటాయింపులను శిక్షణార్థులు విశ్లేషించి, లోపాలను గుర్తించేలా చేయటం; ఈ అవగాహన ఆధారంగా వాళ్ల న్యాయసంవాద వ్యూహాలను రూపొందించుకునేలా చేయటం

**ఆశించిన ఫలితాలు**

- సామాజికంగా అందరినీ కలుపుకోవటంలో ఒక సాధనంగా బడ్జెట్ ప్రాముఖ్యతను శిక్షణార్థులు అర్థం చేసుకుంటారు
- ఎస్సిఎస్పి పట్ల శిక్షణార్థులకు అవగాహన ఏర్పడుతుంది (చరిత్ర, అంశాలు, మార్గదర్శకాలు)
- ఎస్సిఎస్పిలో కేటాయింపులను శిక్షణార్థులు విశ్లేషించి, లోపాలను గుర్తించగలుగుతారు

**సెషన్ నిర్వహణ**

| | |
|---|---|
| సెషన్కి ముందు కృత్యాలు | - |
| పరిచయం | 15 నిమిషాలు |
| ఎస్సిఎస్పిపై ప్రెజెంటేషన్, క్విజ్ | 50 నిమిషాలు |
| శిక్షణార్థులతో చర్చ | 15 నిమిషాలు |
| అభ్యాసం: కేంద్ర బడ్జెట్లో ఎస్సిఎస్పి బడ్జెట్ విశ్లేషన | 55 నిమిషాలు |
| సమాలోచన, ముగింపు | 15 నిమిషాలు |

**కావలసిన వనరులు/ వస్తువులు**

- ఎస్సిఎస్పిపై ప్రెజెంటేషన్
- ప్రతి క్విజ్ బ్రేక్కి ప్రశ్నలు
- కృత్యానికి కావలసిన వనరులు (ఎస్సిఎస్పి వివరణ, గణాంకాలు, మొదలైనవి)
- సెషన్కి ముందు, తరవాత ఇవ్వవలసిన సందేశాలు/ హ్యాండౌట్లు

## సెషన్ 3కి ఫెసిలిటేషన్ నోట్

**సెషన్కి ముందు కృత్యం 1**

- సెషన్కి ఒక రోజు ముందు తమకు ఇష్టమైన, స్ఫూర్తినిచ్చే పాఠ్య పుస్తకం/ ఇతర పుస్తకంతో తమ ఫొటో తీసుకోమని చెప్పండి. (వాళ్లు ఇబ్బందిపడుతుంటే వాళ్ల ముఖం చూపించనవసరం లేదు). ఒక ఫోన్ నెంబరు ఇచ్చి వాట్సాప్ ద్వారా దానికి ఆ ఫొటో పంపించమని చెప్పండి.
- ప్రెజెంటేషన్ సమయంలో స్లైడ్ల మధ్య వీటిల్లో కొన్ని ఫొటోలను చూపించండి. ఆ శిక్షణార్థిని పిలిచి ఆ పుస్తకం వాళ్లకి ఎందుకు నచ్చిందో పంచుకోమని చెప్పండి.
- శిక్షణార్థులకు మాట్లాడే అవకాశం ఇచ్చి, వాళ్ల భావాలను పంచుకుని, ఒకరి గురించి మరొకరికి తెలిసేలా చెయ్యటం ఈ కృత్యం ఉద్దేశం.

**సెషన్కి ముందు కృత్యం 2**

- సెషన్కి ఒక రోజు ముందు 2021-22 కేంద్ర బడ్జెట్లో షెడ్యూల్డ్ కులాల సంక్షేమానికి కేటాయింపులు ('Allocation for Welfare of Scheduled Castes') అన్న దానిని గుర్తించి వాళ్ల/ ఫోను/లాప్టాప్ లో డౌన్లోడ్ చేసుకోమనండి.
- బడ్జెట్ పత్రాలను శిక్షణార్థులు వెదికేలా చేయటం, సెషన్లోని అభ్యాసానికి ఎస్సి బడ్జెట్ వివరాలను చూసేలా చేయటం ఈ కృత్యం ఉద్దేశం.
- ఇది కూడా చేయమనవచ్చు: 2021-22కి జెండర్ బడ్జెట్ని, బాలల బడ్జెట్ని శిక్షణార్థులను గుర్తించమనండి

<u>గమనిక:</u> ఈ రెండు కృత్యాలకు సంబంధించిన సూచనలను వాట్సాప్లో ఆడియో సందేశం లేదా ఎస్ఎంఎస్ ద్వారా పంపించవచ్చు. శిక్షణార్థుల పేర్లు, వాళ్ల ఫోన్ నంబర్లను ముందుగానే తీసుకుని ఉండాలి.

**పరిచయం**

- కొంత చర్చ జరిపి సెషన్కి భూమికను తయారుచేయడం ఈ కృత్యం ఉద్దేశం
- శిక్షణార్థులను ఒక ప్రశ్న అడగండి (ఉదాహరణకు, భారత దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ముఖ్యమైన రెండు అభివృద్ధి సవాళ్లు ఏమిటి/ మీ రాష్ట్రంలో, ప్రాంతంలో దళితులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలు ఏమిటి/ విద్యపై భారత ప్రభుత్వ చాలినంత ధనం ఖర్చు పెడుతోందని అనుకుంటున్నారా?)
- సమాధానాలు చెప్పమని కనీసం 2-3 శిక్షాణార్థులను ప్రోత్సహించండి
- ఇతర శిక్షణార్థులను తమ సమాధానాలను చాట్ బాక్స్లో ఇవ్వమని చెప్పండి

**ప్రెజెంటేషన్**

- నేర్చుకోవాల్సిన అంశాల గురించి చర్చించి సెషన్ని పరిచయం చేయండి. శిక్షణలో పాటించాల్సిన నియమాల గురించి తెలియచేయండి.
- అత్యంత బలహీన ప్రజా సమూహాలు, వాళ్లు ఎదుర్కునే సమస్యలు, ప్రభుత్వ విధానంతో వీటి సంబంధాల గురించి చర్చించండి. పరిచయ కృత్యంలో ఇచ్చిన సమాధానాలను గుర్తు చేయండి.

- ఎస్సిఎస్పి/ టిఎస్పి మార్గదర్శకాలు, అంశాలు, సమస్యల పరిణామం గురించి చర్చించండి.
- ఇప్పుడు చూపించిన స్లైడ్లకు సంబంధించి సరైన సమాధానం గుర్తించే 3-4 ప్రశ్నలు అడగండి.
- ప్రశ్నలకు ఇచ్చిన సమాధానాలను చర్చించండి.
- శిక్షణార్థుల ప్రశ్నలు/ వ్యాఖ్యలు తీసుకోండి.

**శిక్షణార్థులతో చర్చ**

- సెషన్కి ముందు కృత్యంలో ఇచ్చిన 3-4 ఫొటోలను చూపించండి
- వాటికి సంబంధించిన శిక్షణార్థులను పిలిచి ఫొటోలోని పుస్తకం గురించి పంచుకోమనండి

**అభ్యాసం: కేంద్ర బడ్జెట్లో ఎస్సిఎస్పి గురించిన విశ్లేషణ**

- ఎస్సిఎస్పి గురించిన (ఇప్పుడు దీనిని ఎస్సిల సంక్షేమానికి కేటాయింపులు అంటున్నారు) విశ్లేషణ స్లైడ్లు చూపించండి
- ఎస్సిల సంక్షేమానికి కేటాయింపుల'ను గుర్తించగలిగారా అని శిక్షణార్థులను అడగండి
- దానిని గుర్తించటంలో ఏమైనా ఇబ్బందులు పడ్డారేమో వాళ్లని అడగండి. బడ్జెట్ పత్రాలను పొందటం, వాటిని విశ్లేషించటంలోని సాధారణ సవాళ్ల గురించి ఈ సందర్భంగా చర్చించవచ్చు
- ఎస్సిఎస్పి/ టిఎస్పి స్టేట్మెంట్లను ఎలా గుర్తించాలో చర్చించండి; ఒబిఐ పోర్టల్లోని వనరుల గురించి చెప్పండి
- అభ్యాసాన్ని చేయించండి
- అభ్యాసానికి కొన్ని ప్రశ్నలు: ఈ స్టేట్మెంట్లో ఏ రకమైన పథకాలు ఉన్నాయి? ఎస్సిలకు ఏ పథకాలు ప్రత్యక్ష ప్రయోజనాలు ఇస్తున్నాయి, ఏవి ఉపయోగపడవు? కేంద్ర బడ్జెట్లో ఎంత శాతం ఎస్సిలకు వెళుతోంది? ఎస్సి మహిళలకు ఎన్ని పథకాలు ఉన్నాయి? ఈ స్టేట్మెంట్లోని లోపాలు ఏమిటి? దీనిని ఎలా మెరుగుపరచవచ్చు?

**సమాలోచన, ముగింపు**

- సెషన్లోని సందేశాలను పునశ్చరణ చేయండి
- ఏమైనా ప్రశ్నలు ఉన్నాయేమో అడగండి
- సెషన్పై ఆ సమయంలోని ఫీడ్బ్యాక్ తీసుకోండి

**సెషన్ తరవాత**

- శిక్షణార్థులతో పిపిటిని పంచుకోండి
- ఈ సెషన్లో నేర్చుకున్న 3 అంశాలను తరవాత ఈమేల్, ఎస్ఎంఎస్ లేదా వాట్సాప్ ద్వారా పంచుకోమని శిక్షణార్థులను అడగండి
- దీనిని గుర్తు చేస్తూ శిక్షణార్థాలకు ఎస్ఎంఎస్ పంపించవచ్చు

**కృత్యాలు**

- సెషన్కి ముందు, తరవాత కృత్యాలు
- ఎస్సీఎస్పీ విశ్లేషణపై అభ్యాసం

**కీలక సందేశాలు**

- ఎస్సీలకు విధానాల ఆధారంగా వచ్చిన ప్రయోజనాలు, అనుబంధ ప్రయోజనాల మధ్య తేడాను గుర్తించటం ముఖ్యం
- తగినన్ని బడ్జెట్ కేటాయింపులు, నిధుల వినియోగ స్థాయి, భౌతిక లక్ష్యాలను, ఫలితాలను సాధించటం వంటి వాటిల్లో ఎస్సీల సంక్షేమ విషయంలో జవాబుదారీతనాన్ని ఎస్సీఎస్పీ లేవనెత్తగలదు

## సెషన్ 4: జ్ఞానాన్ని కార్యాచరణగా మలచటం

**ఉద్దేశం**

- అడ్వకసీపై శిక్షణార్థుల ప్రస్తుత అనుభవాలు, ఎదుర్కొన్న సమస్యలు చర్చించటం; అడ్వకసీ గురించి, ప్రత్యేకించి బడ్జెట్ అడ్వకసీ గురించి ఆలోచించటానికి మౌలిక చట్రాలను పరిచయం చేయటం, విజయవంతమైన అడ్వకసీ యొక్క ఉదాహరణలను పంచుకోవడం
- కేస్ స్టడీ ద్వారా అడ్వకసీ వ్యూహాలలోని ప్రధాన దశల గురించి శిక్షణార్థులు ఆలోచించేలా చేయటానికి; పిఎంఎస్-ఎస్సికి అడ్వకసీ వ్యూహాల గురించి చర్చించి, వాటిని రూపొందించేలా శిక్షణార్థులను తయారు చేయటం

**ఆశించిన ఫలితాలు**

- ఒక నిర్మాణాత్మక విధానంలో అడ్వకసీ వ్యూహాల గురించి శిక్షణార్థులు ఆలోచించగలుగుతారు, లక్ష్యాలను, సాక్ష్యాలను, ప్రభావితం చేసేవాళ్లను, ఎత్తుగడలను గుర్తించగలుగుతారు
- శిక్షణ కార్యక్రమం గుర్తించిన సమస్యలపై దృష్టి కేంద్రీకరిస్తూ పిఎంఎస్-ఎస్సి అడ్వకసీకి వ్యూహాలను శిక్షణార్థులు రూపొందించగలుగుతారు, వాటికి అవసరమైన విధి విధానాల/ బడ్జెటరీ మార్పులను గుర్తించగలుగుతారు

**సెషన్ నిర్వహణ**

| | |
|---|---|
| పునరావలోకనం, పరిచయం | 10 నిమిషాలు |
| అడ్వకసీలో శిక్షణార్థుల అనుభవంపై చర్చ | 15 నిమిషాలు |
| అడ్వకసీ చట్రాలు, ఉదాహరణలపై ప్రెజెంటేషన్ | 30 నిమిషాలు |
| విరామం | 10 నిమిషాలు |
| కేస్ స్టడీ, బృంద చర్చ | 40 నిమిషాలు |
| అడ్వకసీ వ్యూహాలపై చర్చ | 35 నిమిషాలు |
| ముగింపు | 10 నిమిషాలు |

**కావలసిన వనరులు/ వస్తువులు**

- మెంటిమీటర్/ గూగుల్ ఫారం/ వర్డ్ డాక్యుమెంట్లో క్విజ్
- ప్రెజెంటేషన్
- ఎన్ఎస్‌డిహెచ్ఆర్ పై కేస్ స్టడీ
- బృందకృత్యానికి ప్రశ్నలు

## సెషన్ 4కి ఫెసిలిటేషన్ నోట్

**పునరావలోకనం, పరిచయం**

- సెషన్కి శిక్షణార్థులను స్వాగతించి చర్చించబోయే అంశం నేపథ్యాన్ని వివరించండి.
- గత సెషన్లో చెప్పిన అంశంపై పలు సమాధానాల నుంచి ఎంచుకునే ప్రశ్నల ఆధారంగా పునరావలోకనం చేయండి
- పిఎంఎస్-ఎస్సిలోని ప్రణాళిక, బడ్జెట్, అమలులోని సమస్యలను పునరుద్ఘాటించండి, అడ్వకసీ వ్యూహాలపై చర్చకు ఇది ఉపయోగకరంగా ఉంటుంది

**చర్చ, ప్రెజెంటేషన్**

- ఇప్పటివరకు అడ్వకసీలో శిక్షణార్థుల అనుభవాలను పంచుకోమనండి, ఇందుకు స్లైడ్లలో కొన్ని ప్రశ్నలు వేయండి
- అడ్వకసీ చట్రం, బడ్జెట్ అడ్వకసీలోని దశల గురించి స్లైడ్లు చూపించండి; శిక్షణార్థులు ఇప్పుడు పంచుకున్నదానికీ, దీనికీ మధ్య సంబంధాన్ని చూపండి
- విజయవంతమైన అడ్వకసీ ఉదాహరణలను చర్చించండి, వీటిల్లో అవలంబించిన వ్యూహాలు, ఎత్తుగడల గురించి ఆలోచించమని శిక్షణార్థులకు చెప్పండి
- ఎన్ఆర్ఇజిఏ సామాజిక తనిఖీపై వీడియో చూపించండి; దీని ఆధారంగా వాళ్ల జిల్లాలో పిఎంఎస్-ఎస్సిపై సామాజిక తనిఖీ ఎలా చేస్తారో శిక్షణార్థులను అడగండి. సమయాన్ని బట్టి దీనిని బృంద చర్చ ద్వారా చేయవచ్చు.
- 10 నిమిషాల విరామం.

**కేస్ స్టడీ**

- శిక్షణార్థులను చిన్న బృందాలుగా చేయండి
- కేస్ స్టడీని చదివి ప్రశ్నలకు సమాధానాలను చర్చించమని బృందాలకు చెప్పండి. ఇక్కడ ప్రశ్నలు ఉన్న స్లైడ్ను చూపించవచ్చు.
- ఇచ్చిన సమయం అయిపోయిన తరవాత తమ సమాధానాలను పంచుకోమని బృందాలకు చెప్పండి. చర్చలో పాల్గొనటానికి అన్ని బృందాలకు అవకాశం దొరికేలా చూడండి. కేస్ స్టడీపై ఇంకేమైనా ఆలోచనలు ఉన్నాయేమో అడగండి
- చర్చలోని కీలక సందేశాలను క్రోడీకరించండి

**అడ్వకసీ వ్యూహాలపై చర్చ**

- లక్ష్యాలు, సాక్ష్యాలను తయారు చేసుకోవటం, ప్రభావితం చేసే వాళ్లను, పద్ధతులు/ ఎత్తుగడలతో సహా అడ్వకసీ వ్యూహాలపై చర్చకు దారితీసేలా ప్రశ్నలు అడగండి.

**కృత్యాలు**

- అడ్వకసీపై అనుభవాలు పంచుకోవటం
- కేస్ స్టడీ
- పిఎంఎస్-ఎస్సి కోసం అడ్వకసీ వ్యూహాలపై చర్చ

**కీలక సందేశాలు**

- విధి విధానాలు, బడ్జెట్లను ప్రగతిశీల దిశగా మార్చటంలో విజయవంతంగా ఉపయోగపడిన అడ్వకసీ ఉదాహరణలు ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో ఉన్నాయి
- అడ్వకసీ వ్యూహాలను జాగ్రత్తగా రూపొందించాలి, ఏ వేదికల మీద, ప్రభావితం చేసే వాళ్ళల్లో ఎవరిని వంటి వాటితో సహా నిర్దిష్ట లక్ష్యాలు, ఎత్తుగడలు ఉండాలి

# అనుబంధం I: క్విజ్లు

## సెషన్ 1కి క్విజ్ ప్రశ్నలు

1. విద్యార్థి బడ్జెట్కి ప్రభుత్వ బడ్జెట్కి మధ్య రెండు తేడాలను చెప్పండి.

2. విద్యార్థి బడ్జెట్కి ప్రభుత్వ బడ్జెట్కి మధ్య రెండు పోలికలను చెప్పండి.

3. ఈ కింది వాటిల్లో మళ్లీ మళ్లీ చెయ్యవలసిన ఖర్చులు కానివి ఏవి, ఎందుకు? – అద్దె, ఫోను, బస్సు ప్రయాణం, కాలేజీ ఫీజు, మోటర్బైక్ (గమనిక: సమాధానాలు స్పష్టంగా ఉండకపోవచ్చు. ఉదాహరణకు ఫోను కొనటం మళ్లీ మళ్లీ చేసే ఖర్చు కాదు, కానీ డేటా రీచార్జ్ మళ్లీ మళ్లీ చేసే ఖర్చు అవుతుంది. శిక్షణార్థులను చర్చించి సమాధానాలు ఇవ్వమని చెప్పండి.)

4. వీటిల్లో బడ్జెట్ పత్రం ఏది? (ఒకటికంటే ఎక్కువ సమాధానాలు ఎంచుకోవచ్చు)
    a. వార్షిక ఆర్థిక స్టేట్మెంట్
    b. ఆదాయాల బడ్జెట్
    c. బడ్జెట్ మానిఫెస్టో

5. వ్యయ బడ్జెట్లో వీటిల్లో ఏది ఉండదు?
    a. పథకాలకు బడ్జెట్ అంచనాలు
    b. పన్ను ద్వారా ఆదాయం
    c. పథకాలకు వాస్తవిక ఖర్చు

6. రెవెన్యూ ఖర్చుకి కిందివాటిల్లో ఏవి ఉదాహరణలు?
    a. జీతాలు
    b. అద్దె
    c. పరికరాల కొనుగోలు

7. బడ్జెటు లోటులో ఎప్పుడు పడుతుంది?
    a. ప్రభుత్వ ఆదాయం కంటే ఖర్చు ఎక్కువ ఉన్నప్పుడు
    b. ప్రభుత్వ ఖర్చు కంటే ఆదాయం ఎక్కువ ఉన్నప్పుడు
    c. ఖర్చు, ఆదాయం సమానంగా ఉన్నప్పుడు

8. కేంద్రం స్పాన్సర్ చేసిన పథకాలు ఏవి?
    a. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఒక పథకానికి నిధుల సమకూర్చినప్పుడు
    b. పూర్తి నిధులను కేంద్ర ప్రభుత్వం భరించే పథకాలు
    c. పూర్తి నిధులను రాష్ట్ర ప్రభుత్వం భరించే పథకాలు

9. పది తరవాత ఇచ్చే స్కాలర్షిప్ ఏ రకమైన పథకం?

    a. కేంద్ర ప్రభుత్వ పథకం

    b. కేంద్రం స్పాన్సర్ చేసిన పథకం

    c. రాష్ట్ర ప్రభుత్వ పథకం

10. పిఎంఎస్-ఎస్సి పథకాన్ని ఏ మంత్రిత్వ శాఖ అమలు చేస్తుంది?

    a. సామాజిక న్యాయం, సాధికారీకరణ మంత్రిత్వ శాఖ

    b. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ

    c. విద్యా మంత్రిత్వ శాఖ

    d. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ

11. భారత దేశంలో కింది వాటిల్లో పన్నులు చెల్లించేది ఎవరు?

    a. వ్యాపారవేత్తలు

    b. రైతులు

    c. ఇంటిపని చేసేవాళ్లు

    d. పైన పేర్కొన్న అందరు

12. కింద ఉన్న వాటిల్లో ఏది మీకు 2021-22 బడ్జెటు పత్రాలలో కనిపించదు?

    a. 2020-21 ఆర్ఇ

    b. 2021-22 బిఇ

    c. 2021-22 వాస్తవిక

    d. 2019-20 వాస్తవిక

13. కేంద్ర బడ్జెటుకి సంబంధించి ప్రభుత్వ పత్రాలు మీకు ఎక్కడ దొరుకుతాయి? వాటిని గుర్తించటం ఎలాగో వివరించండి

## సెషన్ 2కి క్విజ్ ప్రశ్నలు

1. బడ్జెటు చక్రంలో మొదటి దశ ఏది?

    a. చట్టం చేయటం

    b. సంప్రదింపులు

    c. తయారీ

    d. ఆడిట్

2. కింది వాటిల్లో ఏది బడ్జెటు చక్రంలో భాగం కాదు?

   a. బడ్జెట్ సమర్పణ

   b. తయారీ

   c. బడ్జెట్ సర్వే

   d. ఆడిట్

3. బడ్జెటు తయారీ ప్రక్రియ ఎప్పుడు మొదలవుతుంది?

   a. మార్చి

   b. సెప్టెంబరు

   c. ఆగస్టు

   d. ఫిబ్రవరి

4. బడ్జెటు సర్క్యులర్ని అన్ని మంత్రిత్వ శాఖలతో జనవరిలో పంచుకుంటారు – తప్పా, ఒప్పా?

5. పిఎంఎస్-ఎస్సికి రాష్ట్రాలు వార్షిక కార్యాచరణ ప్రణాళికను తయారు చేయటానికి ఆఖరు తేదీ ఏది?

   a. ముందు సంవత్సరం 28 ఫిబ్రవరి

   b. ముందు సంవత్సరం 28 మార్చి

   c. ముందు సంవత్సరం 15 మార్చి

   d. ముందు సంవత్సరం 15 ఏప్రిల్

6. పిఎంఎస్-ఎస్సి పథకానికి కేంద్రం, రాష్ట్రాలు నిధులు సమకూర్చే కొత్త నిష్పత్తి ఏది?

   a. 100 శాతం కేంద్రం ద్వారా

   b. 90:10

   c. 60:40

   d. 75:25

7. పిఎంఎస్-ఎస్సి పథకంలో నిధులు సమకూర్చే కొత్త నిష్పత్తిలో సమస్యలు ఏమిటి?

   a. ఇది కీలక పథకానికి నిధులు సమకూర్చే నిష్పత్తి

   b. మూల సంవత్సరంతో పోలిస్తే కేంద్ర సహాయానికి 5 శాతం పరిమితి ఉంది

   c. a, b రెండూ

   d. ఏదీ కాదు

8. కొత్త మార్గదర్శకాల ప్రకారం పిఎంఎస్-ఎస్సి పథకంలో నిధుల జారీ విధానం ఏమిటి?

   a. రాష్ట్ర కన్సాలిడేటెడ్ నిధి ద్వారా

   b. కేంద్ర, రాష్ట్రాల వాటాను రాష్ట్ర ఆర్థిక శాఖకి నేరుగా బదిలీ చేస్తారు

   c. లబ్ధిదారుల ఖాతాకి విడివిడిగా కేంద్ర, రాష్ట్రాల వాటాలను బదిలీ చేస్తారు

   d. జిల్లా ట్రెజరీ ద్వారా

9. సా.న్యా.సా.మం. శాఖకి అందుబాటులో ఉండే బడ్జెటు వనరులు పిఎంఎస్-ఎస్సి పథకానికి బడ్జెటు కేటాయింపులను ప్రభావితం చేస్తాయా?

   a. అవును

   b. కాదు

10. కింద పేర్కొన్న ఏ సమస్యలను కొత్త మార్గదర్శకాలు పరిష్కరించలేదు?

   a. అర్హత ప్రామాణికంలో కుటుంబ ఆదాయాన్ని సవరించకపోవటం, దానిని పాటించకపోవటం

   b. కార్యాచరణ ప్రణాళిక, దరఖాస్తులు అందచెయ్యటానికీ, నిధుల పంపిణీకీ నిర్దిష్ట కాల పట్టిక లేకపోవటం

   c. లబ్ధిదారుల వివరాలకు సంబంధించిన సమస్యలు

   d. a & c రెండూ

   e. అన్నీ

   f. ఏదీ కాదు

11. కమిటెడ్ లయబలిటి వ్యవస్థ కింద అర్హులైన లబ్ధిదారుల సంఖ్యను బట్టి అవసరమైనన్ని నిధులు రాష్ట్రాలకు లభిస్తాయి – తప్పా, ఒప్పా?

12. 2021 మార్గదర్శకాల ప్రకారం పిఎంఎస్-ఎస్సికి నిధుల విడుదలలో ప్రధానమైన మార్పు ఏమిటి?

13. ఎంపి లేదా ప్రభుత్వ అధికారితో మాట్లాడే అవకాశం వస్తే, పిఎంఎస్-ఎస్సిలో ఏ రెండు సమస్యల గురించి ప్రస్తావిస్తారు?

## సెషన్ 3కి క్విజ్ ప్రశ్నలు

1. స్పెషల్ కాంపొనెంట్ ప్రణాళిక (ఎస్సిపి)ని ఎప్పుడు ప్రవేశ పెట్టారు?

   a. 2006

   b. 1979

   c. 1956

   d. 2013

2. ఎస్సిఎస్పి ప్రస్తుత పేరు ఏమిటి?

a. స్పెషల్ కాంపొనెంట్ ప్రణాళిక (ఎస్సిపి)

b. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి ప్రణాళిక

c. షెడ్యూల్డ్ కులాల బడ్జెటు ప్రణాళిక

d. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక

3. ఎస్సిఎస్పి కింద అన్ని ప్రభుత్వ పథకాలకు నిధులు కేటాయిస్తారా?

a. అవును

b. కాదు

4. ఎస్సిఎస్పి ఉద్దేశం ఏమిటి?

a. ఎస్సిలకు ప్రత్యేక పథకాలను అమలు చేయటం

b. ఎస్సిలకు నగదు బదలీలు అందచేయటం

c. అభివృద్ధి ప్రయోజనాలు ఎస్సిలకు చేరేలా చూడటం

d. ఎస్సిలకు చేసే కేటాయింపులను ప్రత్యేక బడ్జెట్ స్టేట్మెంట్లో పొందుపరచటం

5. ఎస్సిఎస్పి కింద ఎస్సిలకు రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలి. ఒప్పా, తప్పా?

a. ఒప్పు

b. తప్పు

6. ప్రభుత్వ బడ్జెట్ల ప్రయోజనాలు అందరికీ సమానంగా అందకపోవటానికి కారణాలు ఏమిటనుకుంటున్నారు?

7. ఎస్సిలు/ దళితులకు లక్షిత పథకాలను మూడింటిని పేర్కొనండి?

8. ఎస్సిఎస్పి కింద పేర్కొన్న అధిక శాతం పథకాలు ఎస్సిలకు ప్రత్యక్ష ప్రయోజనాలు ఇస్తాయి – ఒప్పా, తప్పా?

9. కింది పేర్కొన్న ఏ కేంద్ర బడ్జెట్ పత్రాలలో ఎస్సిఎస్పి కనపడుతుంది?

a. విహంగ వీక్షణంలో బడ్జెటు

b. వ్యయ పద్దులు

c. ఆదాయ బడ్జెటు

d. వార్షిక ఆర్థిక స్టేట్మెంట్

## సెషన్ 4కి క్విజ్ ప్రశ్నలు

1. అడ్వకసీ ఉద్దేశం ఎప్పుడూ ప్రభుత్వ విధానాలను లేదా చట్టాలను మార్చటంగానే ఉంటుంది – ఒప్పా, తప్పా?

2. అడ్వకసీ కోసం మీరు కలవగలిగిన అయిదు రకాల వ్యక్తులను పేర్కొనండి.

3. సామాజిక న్యాయం, సాధికారీకరణ శాఖ రాష్ట్ర స్థాయి కార్యదర్శితో మాట్లాడుతున్నప్పుడు పిఎంఎస్-ఎస్సికి సంబంధించి పేర్కొనే 3-4 సమస్యలు ఏమిటి? పత్రికా విలేఖరితో మాట్లాడుతుంటే ఏం చెబుతారు? మీ సమాధానం మారుతుందా?

4. మీ ప్రాంతంలో పిఎంఎస్-ఎస్సి సామాజిక తనిఖీకి ఏ దశలు అవలంబిస్తారు?

# అనుబంధం II: వర్క్ షీట్స్

## I. విద్యార్థి బడ్జెటుపై అభ్యాసం (సెషన్ 1)

**మీ స్వంత బడ్జెట్ ను రూపొందించండి**

**ఆదాయం**

| వనరులు | | మొత్తం(రూ.) | |
|---|---|---|---|
| | | నెలకి | సంవత్సరానికి |
| ఇంటి దగ్గర నుంచి వచ్చిన డబ్బు | | | |
| ఉపకార వేతనం | | | |
| ఉద్యోగం నుంచి ఆదాయం | | | |
| అప్పు | | | |
| ఇతరాలు: | | | |
| | | | |
| | | | |
| మొత్తం ఆదాయం (I) | | | |
| ఖర్చు | | | |
| ట్యూషన్ ఫీజు | | | |
| వసతి (హాస్టల్ ఫీజు లేదా అద్దె) | | | |
| భోజనం (సరుకులు/ మెస్ బిల్లు) | | | |
| బట్టలు | | | |
| రవాణా | | | |
| మొబైల్ బిల్లులు | | | |
| పుస్తకాలు, స్టేషనరీ | | | |
| కరెంటు, గ్యాస్, నీళ్లు | | | |
| అప్పు చెల్లింపు | | | |
| ఆటలు/ హాబీలు | | | |
| వైద్య/ ఆరోగ్య ఖర్చులు | | | |
| ఇతర ఖర్చులు: | | | |
| | | | |
| | | | |
| **మొత్తం ఖర్చు (E)** | | | |
| **మిగులు (I-E)** | | | |
| **లోటు (E-I)** | | | |

## II. బడ్జెట్ల ట్రాకింగ్ పై అభ్యాసం (సెషన్ 1)

**కేంద్ర బడ్జెటు పత్రాల నుంచి సా.న్యా.సా.మం. శాఖ బడ్జెటును ట్రాకింగ్ చేయటం**

కింది పట్టికను నింపండి:

| సా.న్యా.సా.మం. శాఖ మొత్తం బడ్జెటు | 2019-20కి వాస్తవిక ఖర్చు (2019-20 ఎ) | 2020-21కి బడ్జెటు అంచనాలు (2020-21 బిఇ) | 2020-21కి సవరించిన అంచనాలు (2020-21 ఆర్ఇ) | 2021-22కి బడ్జెటు అంచనాలు (2021-22 బిఇ) | కేటాయింపులలో మార్పు, శాతంలో (2020-21 బిఇ తో పోలిస్తే 2020-21 బిఇ) |
|---|---|---|---|---|---|
| | | | | | |

**కేంద్ర బడ్జెటు పత్రాల నుంచి పదవతరగతి తరవాత ఉపకారవేతనాలకు బడ్జెటును ట్రాకింగ్ చేయటం**

కింది పట్టికను నింపండి:

| పిఎంఎస్-ఎస్సి | 2019-20కి వాస్తవిక ఖర్చు (2019-20 ఎ) | 2020-21కి బడ్జెటు అంచనాలు (2020-21 బిఇ) | 2020-21కి సవరించిన అంచనాలు (2020-21 ఆర్ఇ) | 2021-22కి బడ్జెటు అంచనాలు (2021-22 బిఇ) | కేటాయింపులలో మార్పు, శాతంలో (2020-21 బిఇ తో పోలిస్తే 2020-21 బిఇ) |
|---|---|---|---|---|---|
| | | | | | |

## III. బడ్జెట్ల ట్రాకింగ్ హోమ్వర్క్ షీట్ (సెషన్ 1)

కింది పట్టికను నింపండి:

| పథకం/ సంస్థ | 2019-20 ఎ | 2020-21 బిఇ | 2020-21 ఆర్ఇ | 2021-22 బిఇ | 2020-21 బిఇ తో పోలిస్తే 2020-21 బిఇ కేటాయింపులలో మార్పు, శాతంలో |
|---|---|---|---|---|---|
| ఎస్సిలకు మెట్రిక్కి ముందు ఉపకార వేతనాలు | | | | | |
| షెడ్యూల్డ్ కులాలకు జాతీయ కమీషన్ | | | | | |
| ఎస్సిలకు జాతీయ ఫెలోషిప్ | | | | | |
| ఎస్సిలకు జాతీయ విదేశీ ఉపకార వేతనాలు | | | | | |
| ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన | | | | | |

## IV. షెడ్యూల్డ్ కులాల సంక్షేమానికి కేటాయింపుల' స్టేట్మెంట్ విశ్లేషణపై అభ్యాసం (సెషన్ 3)

**కేంద్ర బడ్జెట్ పత్రాల నుంచి ఎస్సీలకు కేటాయింపుల విశ్లేషణకు బృంద కృత్యం**

కింది పట్టికను నింపండి:

| | 2019-20కి వాస్తవిక ఖర్చు (2019-20 ఎ) | 2020-21కి బడ్జెటు అంచనాలు (2020-21 బిఇ) | 2020-21కి సవరించిన అంచనాలు (2020-21 ఆర్ఇ) | 2021-22కి బడ్జెటు అంచనాలు (2021-22 బిఇ) | కేటాయింపులలో మార్పు, శాతంలో (2020-21 బిఇ తో పోలిస్తే 2020-21 బిఇ) |
|---|---|---|---|---|---|
| షెడ్యూల్డ్ కులాల సంక్షేమానికి మొత్తం కేటాయింపులు (A) | | | | | |
| కేంద్రం స్పాన్సర్ చేసిన పథకాలకు మొత్తం కేటాయింపులు (B) | | | | | |
| కేంద్ర రంగ పథకాలకు మొత్తం కేటాయింపుల (C) | | | | | |
| కేంద్రం స్పాన్సర్ చేసిన పథకాలు, కేంద్ర రంగ పథకాల మొత్తం (B+C) | | | | | |
| సిఎస్ఎస్, కేంద్ర రంగ కేటాయింపుల మొత్తంలో ఎస్సీల సంక్షేమానికి కేటాయించిన వాటా (A/(B+C)*100 | | | | | |

# అనుబంధం III: ఫీడ్బ్యాక్ ఫారం

**ఫీడ్బ్యాక్ ఫారం**

పేరు: ______________________ ______________________ ______________________

ఈమేల్: ______________________ ______________________ ______________________

ప్రాంతం: ______________________ ______________________ ______________________

1. మొత్తంగా శిక్షణ కార్యక్రమం పై మీ అభిప్రాయం?

అద్భుతం __________చాలా బాగుంది _________బాగుంది _________ పరవాలేదు _________బాగాలేదు______

2. శిక్షణ కార్యక్రమం లోని దిగువ అంశాలపై మీ అభిప్రాయం తెలియచేయండి:

| | అద్భుతం | చాలా బాగుంది | బాగుంది | పరవాలేదు | బాగాలేదు |
|---|---|---|---|---|---|
| a. మీరు కోరుకున్నవి నెరవేరటం | 5 | 4 | 3 | 2 | 1 |
| b. శిక్షణ కార్యక్రమం అంశాలు | 5 | 4 | 3 | 2 | 1 |
| c. శిక్షణ కార్యక్రమం లోని ఇచ్చిన వస్తువులు | 5 | 4 | 3 | 2 | 1 |
| d. నేర్చుకునే ప్రక్రియలో శిక్షణార్థులు క్రియా శీలంగా పాల్గొనటానికి అవకాశాలు | 5 | 4 | 3 | 2 | 1 |
| e. శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలు, నైపుణ్యాలను సాధన చెయ్యటానికి అవకాశాలు | 5 | 4 | 3 | 2 | 1 |
| f. శిక్షణ కార్యక్రమ వాతావరణం | 5 | 4 | 3 | 2 | 1 |

3. శిక్షణా కాలం (మీకు అనిపించిన దాని చుట్టూ గీత గీయండి)

i. చాలా ఎక్కువ__________సరిగ్గా ఉంది__________చాలా తక్కువ__________

4. శిక్షణ కార్యక్రమం లోని ఏ అంశాలు/ సెషన్లు మీకు బాగా నచ్చాయి? (వర్క్‌షాప్ బలాలు)

5. శిక్షణ కార్యక్రమం లోని ఏ అంశాలు/ సెషన్లు మీకు అంతగా నచ్చలేదు? (శిక్షణ కార్యక్రమం లోని లోపాలు)

6. శిక్షణ కార్యక్రమాన్ని మెరుగుపరచటానికి, మరింత ప్రభావశీలంగా ఉండటానికి ఏ మార్పులు సూచిస్తారు?

7. ఇంకా ఏమైనా అభిప్రాయాలు

ఈ ఫారంని శిక్షణ కార్యక్రమం ఫెసిలిటేటర్కి ఇవ్వండి. ధన్యవాదాలు!

# అనుబంధం IV: శిక్షణా అవసరాల అంచనాకి నమూనా ప్రశ్నావళి

## శిక్షణా అవసరాల అంచనాకి ప్రశ్నావళి

1. వ్యక్తిగత సమాచారం

| | |
|---|---|
| మీ పేరు | |
| మీరు ఏం చదువుతున్నారు? (సరైనదాని మీద టిక్ పెట్టండి) | a) ఇంటర్మీడియట్<br>b) డిగ్రీ<br>c) పోస్ట్ గ్రాడ్యుయేషన్<br>d) ఎం.ఫిల్/ పిహెచ్డి |
| మీ కళాశాల, విశ్వవిద్యాలయం పేరు | |
| మీ కళాశాల, విశ్వవిద్యాలయం ఉన్న ప్రాంతం | |
| నివాస ప్రాంతం | |
| శిక్షణలో ఏ భాష వీలుగా ఉంటుంది?<br>(సరైనదాని మీద టిక్ పెట్టండి) | a) తెలుగు<br>b) హింది<br>c) ఇంగ్లీషు |
| మీ ఈమేల్ | |
| మీ ఫోన్ నంబరు | |

2. బడ్జెట్ పత్రాన్ని ఎప్పుడైనా చూశారా?

   a) చూశాను

   b) చూడలేదు

చూస్తే, ఈ కింది ప్రశ్నలకు సమాధానం చెప్పండి:

3. ఏ స్థాయి ప్రభుత్వ బడ్జెటు పత్రాలను మీరు చూశారు? (ఒకటి కంటే ఎక్కువ జవాబులు చెప్పవచ్చు)

   a) పంచాయితి బడ్జెటు

   b) నగరపాలక సంస్థ బడ్జెటు

   c) రాష్ట్ర బడ్జెటు

   d) కేంద్ర బడ్జెటు

4. మీ పని కోసం మీరు ఎప్పుడైనా బడ్జెటు పత్రం నుంచి గణాంకాలు సేకరించారా?

   a) సేకరించాను

   b) లేదు

5. సేకరిస్తే, ఏ పథకం కోసం బడ్జెటు నుంచి గణాంకాలు సేకరించారు? (ఒకటి కంటే ఎక్కువ జవాబులు చెప్పవచ్చు)

   a) షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక

   b) పది ముందు ఉపకార వేతనాల పథకం

   c) పది తరవాత ఎస్సిలకు ఉపకార వేతనాల పథకం

   d) మాన్యువల్ స్కావెంజర్ల విముక్తి, పునరావాసానికి స్వయం ఉపాధి పథకం (ఎస్ఆర్ఎంఎస్)

   e) ఇతరాలు, పేర్కొనండి:

6. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పత్రాలలో ఏ రంగం కింద పిఎంఎస్-ఎస్సి బడ్జెటును నివేదిస్తారు?

   a) సామాజిక రంగం

   b) ఆర్థిక రంగం

   c) సాధారణ రంగం

7. భారత దేశంలో విద్యా బడ్జెటు/ ప్రభుత్వ ఖర్చు జిడిపిలో ఎంత శాతం ఉంటుంది?

   a) జిడిపిలో 3 శాతం కంటే ఎక్కువ

   b) జిడిపిలో 3 శాతం కంటే తక్కువ

8. షెడ్యూల్డ్ కులాల ఉప-ప్రణాళిక (ప్రస్తుతం దీనిని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాచరణకు నిధులు, డిఎపిఎస్సి అంటున్నారు) గురించి మీరు విన్నారా? (సరైనదాని మీద టెక్కు పెట్టండి)

   a) విన్నాను

   b) లేదు

9. ఎస్సిఎస్పి వ్యూహం ప్రధాన ఉద్దేశం ఏమిటి?

   a) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అమలులో ఉన్న పథకాలలో/ కార్యక్రమాలలో ఎస్సిలకు వాళ్ల జనాభా నిష్పత్తిలో నిధులు కేటాయించటం

   b) ఎస్సిలకు ప్రత్యేక బడ్జెటు కేటాయింపు

10. ఎస్సిలకు పదవతరగతి తరవాత ఉపకార వేతనాల గురించి మీకు తెలుసా (పిఎంఎస్-ఎస్సి)?

a) తెలుసు

b) తెలియదు

తెలిస్తే, కింది ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి:

11. పిఎంఎస్-ఎస్సి పథకం గురించి మీకు ఎలా తెలిసింది?

a) స్వచ్ఛంద సంస్థల సమావేశాలలో చర్చల ద్వారా

b) ఎన్సిడిహెచ్ఆర్ ఇచ్చిన శిక్షణ/ అవగాహనా కార్యక్రమం ద్వారా

c) మీ పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయం ద్వారా

d) వివిధ మీడియా వనరుల ద్వారా

e) పథక మార్గదర్శకాలు చదవటం ద్వారా

12. ఎస్సి/ ఎస్టి విద్యార్థులకు పిఎంఎస్-ఎస్సి పథకం ఎప్పుడు మొదలుపెట్టారు?

a) 1944

b) 1980

13. పిఎంఎస్-ఎస్సి ద్వారా ఏమేమి ఖర్చులు లభిస్తాయి?

a) మేంటెన్స్ అలవెన్స్

b) తప్పనిసరిగా కట్టవలసిన తిరిగి ఇవ్వని ఫీజులు

c) స్టడీ టూర్ ఖర్చులు

d) థీసిస్ టైపింగ్

e) పై అన్నీ

14. పిఎంఎస్-ఎస్సి పొందటానికి అన్ని వనరుల నుంచి తల్లిదండ్రుల/ సంరక్షకుల ఆదాయం ఇంతకు మించగూడదు:

a) సంవత్సరానికి 2.5 లక్షల రూపాయలు

b) సంవత్సరానికి 2 లక్షల రూపాయలు

15. పిఎంఎస్-ఎస్సి ఎవరు తీసుకోవచ్చు?

a) ఉన్నత పాఠశాల తరవాత పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు

b) ఉన్నత పాఠశాల ముందు పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు

16. పిఎంఎస్-ఎస్సి అమలును ఏ మంత్రిత్వ శాఖ/ సంస్థ చేపడుతుంది?

a) సామాజిక న్యాయం, సాధికారీకరణ మంత్రిత్వ శాఖ

b) జాతీయ షెడ్యూల్డ్ కులాల ఆర్థిక, అభివృద్ధి కార్పొరేషన్

c) జాతీయ సఫాయి కర్మాచారీల ఆర్థిక, అభివృద్ధి కార్పొరేషన్ (ఎన్ఎస్కెఎఫ్డిసి)

d) విద్యా మంత్రిత్వ శాఖ

17. పిఎంఎస్-ఎస్సికి నిధులు ఎక్కడ నుంచి వస్తాయి?

a) కేంద్ర ప్రభుత్వం నుంచి

b) రాష్ట్ర ప్రభుత్వాల నుంచి

c) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రెండింటి నుంచి

d) పైవి ఏవీ కావు

18. ఎస్సి సముదాయంలో ఉన్నత చదువులు చదవటానికి పిఎంఎస్-ఎస్సి దోహదం చేస్తుందని అనుకుంటున్నారా?

a) అవును

b) కాదు

19. పిఎంఎస్-ఎస్సి ద్వారా ప్రయోజనం పొందినవారు ఎవరైనా మీకు తెలుసా?

a) తెలుసు

b) తెలియదు

20. మీ కుటుంబ సభ్యులు/ పరిచయస్తులు ఎవరైనా పిఎంఎస్-ఎస్సి ద్వారా ప్రయోజనం పొందారా?

a) పొందారు

b) పొందలేదు

21. పిఎంఎస్-ఎస్సి అమలులో ప్రధాన సమస్యలు ఏమిటనుకుంటున్నారు?

______________________________

______________________________

______________________________

22. బడ్జెట్లు, బడ్జెట్ అడ్వకసీ గురించి శిక్షణ కార్యక్రమం నుంచి ఏమి నేర్చుకోవాలని అనుకుంటున్నారు?

______________________________

______________________________

______________________________

# అనుబంధం V: ఫెసిలిటేటర్లకు వనరులు

## 1. బడ్జెట్కి సంబంధించిన పత్రాలు, సంస్థలు, కొన్ని సాంకేతిక పదాల వివరణ

బడ్జెట్కి సంబంధించిన అన్ని ప్రధాన పత్రాలు, సంస్థలు, కొన్ని సాంకేతిక పదాలను ఈ విభాగంలో వివరిస్తాం. తేలికగా ఉపయోగించటానికి ఈ విభాగాన్ని మూడు పట్టికలుగా విభజించాం:

- పట్టిక 1: బడ్జెట్కి సంబంధించిన ప్రధాన పత్రాలు
- పట్టిక 2: బడ్జెట్కి సంబంధించిన ప్రధాన సంస్థలు
- పట్టిక 3: బడ్జెట్లలో తరచు ఉపయోగించే కొన్ని సాంకేతిక పదాలు

**పట్టిక 1: బడ్జెట్ పత్రాలు**

| పత్రం | వివరణ |
|---|---|
| బడ్జెట్ ప్రసంగం | పార్లమెంటు/ రాష్ట్ర అసెంబ్లీకి బడ్జెటుని సమర్పించేటప్పుడు కేంద్ర/ రాష్ట్ర ఆర్థిక మంత్రి చేసే ప్రసంగ పాఠం. |
| విహంగ వీక్షణంలో బడ్జెట్ | ప్రభుత్వం (పన్నులు, అప్పుల ద్వారా) సమీకరించే మొత్తం డబ్బులు, ఆ డబ్బుని ఎలా ఖర్చు చేస్తారో వివరాలు ఉంటాయి, బడ్జెటు లోటులో/ మిగులులో ఉందో కూడా తెలియచేస్తుంది. |
| వార్షిక ఆర్థిక స్టేట్మెంట్ | విహంగ వీక్షణంలో బడ్జెట్ లాంటిదే, రాజ్యాంగంలోని 112 అధికరణం అవసరాలకు అనుగుణంగా సమాచారం ఉంటుంది. |
| బడ్జెట్ ప్రధానాంశాలు | బడ్జెట్ కీలకాంశాలను, సాధించిన ముఖ్యమైన అంశాలు, బడ్జెట్ ప్రతిపాదనలు, నిధుల కేటాయింపు, పన్ను ప్రతిపాదనల సారాంశం వంటివి ఈ పత్రం క్లుప్తంగా వివరిస్తుంది. |
| ఖర్చు పద్దులు | అన్ని మంత్రిత్వ శాఖల మొత్తం ఖర్చు సారాంశాన్ని ఇస్తుంది. అంతేకాకుండా ఖర్చుని వివిధ వర్గీకరణలో పొందుపరుస్తుంది, ఉదాహరణకు మహిళలు, బాలలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులు, మతపర అల్పసంఖ్యాక వర్గాలకు సంబంధించిన పథకాలకు కేటాయించిన నిధుల సారాంశం. |
| వ్యయ బడ్జెట్ | ప్రతి మంత్రిత్వ శాఖ వారీగా ఖర్చు వివరాలను ఇస్తుంది. |
| గ్రాంట్లకు డిమాండులు/ అప్రాప్రియేషన్ బిల్లు | ఈ రెండు పత్రాలు రాజ్యాంగపరంగా అవసరమైనవి, వివిధ మంత్రిత్వ శాఖలకు, పథకాలకు పేర్కొన్న నిధులు కేటాయించమని పార్లమెంటుని ఈ పత్రాల ద్వారా అడుగుతారు. ఓటింగ్ ద్వారా ఈ పత్రాలను పార్లమెంటు ఆమోదిస్తుంది. |
| ఆదాయ బడ్జెట్ | వివిధ వనరుల ద్వారా డబ్బును ప్రభుత్వం ఎలా సమీకరించదలుచుకుందో వివరంగా తెలియ చేస్తుంది. |
| ఆర్థిక బిల్లు | పార్లమెంటులో ప్రవేశ పెట్టి (ఓటింగ్) జరిగే బిల్లు, ప్రభుత్వం ప్రతిపాదించే పన్ను మార్పులను అమలులోకి తీసుకునిరావటానికి వివిధ చట్ట సవరణలు ఇందులో ఉంటాయి. |

| | |
|---|---|
| ఆర్థిక బిల్లు మెమొరాండం | ఆర్థిక బిల్లులోని వివిధ చట్టపర అంశాలు, వాటి ప్రభావం తేలిక భాషలో ఈ పత్రం వివరిస్తుంది. |
| వదులుకున్న ఆదాయం వివరాలు | వివిధ వర్గాల పన్ను చెల్లింపుదారులకు ఇచ్చిన రకరకాల ప్రోత్సాహకాల ప్రభావం ఆదాయం మీద ఎలా ఉంటుందో ఈ స్టేట్మెంట్ తెలియచేస్తుంది.<br>కేంద్ర పన్నుల విధానం కింద ఆదాయంపై పన్నుల ప్రోత్సాహకాల ప్రభావం తెలియచేసే స్టేట్మెంట్ అని కూడా దీనిని అంటారు. |
| స్థూల ఆర్థిక చట్రం | ఆర్థిక అభివృద్ధికి గల అవకాశాల పట్ల ప్రభుత్వ అంచనాని వివరిస్తుంది. |
| మధ్య కాల విత్త విధానం | రాబోయే మూడు సంవత్సరాలకు బడ్జెటు లోటుకు పరిమితులను, పన్నులు, పన్నేతర ఆదాయాలకు లక్ష్యాలను నెలకొల్పే స్టేట్మెంట్. |
| విత్త విధాన వ్యూహం | సరైన విత్త విధానాలను అవలంబించటానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వివరించే స్టేట్మెంట్, ఎఫ్ఆర్బిఎం చట్టం కింద విధించిన లోటు పరిమితిని అతిక్రమించటానికి కారణాలను వివరిస్తుంది. |

**పట్టిక 2: బడ్జెట్ ప్రక్రియలో పాలుపంచుకునే ప్రధాన సంస్థలు**

| సంస్థ | బడ్జెట్ తయారీలో పాత్ర |
|---|---|
| ఆర్థిక కమీషన్ | కేంద్రం నుంచి రాష్ట్రాలకు అయిదేళ్లు కాలంలో బదిలీ చెయ్యవలసిన వనరుల మొత్తాన్ని సిఫారసు చేస్తుంది. 2017 నవంబరులో 15వ ఆర్థిక కమీషన్ని ఏర్పాటు చేసి 2020-25 కాలానికి సిఫారసులు చెయ్యమన్నారు. ఇది రెండు నివేదికలను సమర్పించాలి. 2020-21 ఆర్థిక సంవత్సరానికి సిఫారసులతో కూడిన మొదటి నివేదికను 2020 ఫిబ్రవరి 1న పార్లమెంటు ముందు ఉంచింది. 2021-26 కాలానికి సంబంధించిన సిఫారసులతో తుది నివేదికను 2020 అక్టోబరులో సమర్పించింది. |
| కంప్ట్రోలర్ ఎండ్ ఆడిటర్ జనరల్ (సిఎజి) | భారత రాజ్యాంగంలోని 148 అధికరణం కింద ఏర్పడిన సిఎజి 'ప్రభుత్వ ఖజానాకి సంరక్షకురాలిగా' ఉండాలి. అధిక మొత్తంలో ప్రభుత్వ నిధులు లభించే సంస్థలు, అథారిటీలతో సహా భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయ, వ్యయాలను అది ఆడిట్ చేస్తుంది.<br>భారతీయ ఆడిట్, అకౌంట్స్ శాఖకి సిఎజి అధిపతి, దాని వ్యవహారాలను భారతీయ ఆడిట్, అకౌంట్స్ సర్వీస్కి చెందిన అధికారులు నిర్వహిస్తారు. ప్రభుత్వ కార్పొరేషన్లకు, అంటే కేంద్ర ప్రభుత్వానికి 51 శాతానికి మించి వాటా ఉన్న బ్యాంకింగేతర కంపెనీలకు, ప్రభుత్వ కంపెనీలకు అనుబంధంగా ఉన్న కంపెనీలకు సిఎజి  బయటి ఆడిటర్గా ఉంటుంది.<br>ఆర్థిక సంవత్సరం ముగిసిన తరవాత ప్రభుత్వ ఆదాయ, ఖర్చు పద్దులను ఆడిట్ చేసి, ఆ నివేదికను పార్లమెంటు ముందు ఉంచుతుంది. ప్రతి సంవత్సరం సుమారు 40 ఆడిట్ నివేదికలను పార్లమెంటు ముందు సిఎజి ఉంచుతుంది. |

| | |
|---|---|
| కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ (సిజిఏ) | కేంద్ర ప్రభుత్వ శాఖలవారీ పద్దులను పర్యవేక్షించటానికి 1976లో కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ (సిజిఏ)ని ఏర్పాటు చేశారు. ఆర్థిక మంత్రిత్వ శాఖ కింద పనిచేసే సిజిఏ ప్రధాన విధులు:<br>అ) కేంద్ర అకౌంట్స్ కార్యాలయాలు అకౌంటింగ్లో తగిన ప్రామాణికాలు పాటించేలా పర్యవేక్షించటం.<br>ఆ) భారత ప్రభుత్వ నెలవారీ, వార్షిక అకౌంట్ల స్టాక్ టేకింగ్<br>ఇ) భారత కన్సాలిడేటెడ్ నిధి, కంటింజెన్సీ నిధి, ప్రభుత్వ అకౌంట్స్కు స్టడీకి సంబంధించి రాజ్యాంగంలోని 283 అధికరణం కింద నియమాలను అమలు చేయటం.<br><br>కేంద్ర ప్రభుత్వ అప్రాప్రియేషన్ అకౌంట్స్, ఫైనాన్స్ అకౌంట్స్కు సంబంధించిన సంక్షిప్త రూపాన్ని కూడా అది తయారుచేస్తుంది. సిజిఏ తయారు చేసిన అకౌంట్స్ని కంప్ట్రోలర్ ఎండ్ ఆడిటర్ జనరల్ (సిఎజి) ఆడిట్ చేస్తుంది. ఇలా ఆడిట్ చేసిన అకౌంట్స్ని పార్లమెంటు ఉభయ సభల ముందు ఉంచుతారు. సిఎజి అధికారాలు, విధులను రాజ్యాంగంలోని 149వ అధికరణం వివరిస్తుంది. అధికరణం 151 ప్రకారం కేంద్ర, రాష్ట్రాల అకౌంట్స్కు సంబంధించిన నివేదికలను సిఎజి తయారు చెయ్యాలి. |
| పార్లమెంటు | ప్రభుత్వ నిధులపై పార్లమెంటు నిఘాలో ప్రధానంగా రెండు విధులు ఉంటాయి:<br>(అ) ప్రభుత్వ ఖర్చును, కేంద్ర బడ్జెటు పన్ను ప్రతిపాదనలను తనిఖీ చేసి, ఆమోదించటం<br>(ఆ) వివిధ కార్యక్రమాలకు కేటాయించిన నిధుల వినియోగాన్ని పార్లమెంటరీ కమిటీల ద్వారా పరిశీలించటం.<br><br>బడ్జెటుపై కూడా పార్లమెంటు నియంత్రణ ఉంటుంది. దీని కోసం పార్లమెంటు మూడు కమిటీలను ఏర్పాటు చేస్తుంది.<br><br>1. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ: సిఎజి నివేదికను ఇది పరిశీలిస్తుంది. దాని దృష్టికి వచ్చిన విస్తృత ప్రజా ప్రయోజనం ఉన్న ఇతర అవకతవకలను కూడా అది పరిశీలించవచ్చు.<br>2. ఎస్టిమేట్స్ కమిటీ: వివిధ ప్రణాళికలు, పథకాల ఉద్దేశాలను సమర్థంగా సాధించేందుకు అది ప్రతిపాదనలను పరిశీలించి, ప్రజా ధనాన్ని సక్రమంగా వినియోగించటానికి మార్గాలను సూచించవచ్చు.<br>3. ప్రభుత్వ రంగ సంస్థలపై కమిటీ: భారత కన్సాలిడేటెడ్ నిధి నుండి డబ్బులు పొందే ప్రభుత్వ రంగ సంస్థల నివేదికలను, అకౌంట్లను ఇది తనిఖీ చేస్తుంది. వీటిపై సిఎజి నివేదికలను కూడా అధ్యయనం చేసి నిర్వహణ/ యాజమాన్యంలో, ఉత్పత్తిలో మెరుగుపరుచుకోవలసిన వాటి గురించి, పొదుపు చర్యల గురించి వివిధ ప్రభుత్వ రంగ సంస్థలకు సూచనలు చేస్తుంది. |
| గిలిటోన్ | గ్రాంట్ల కోసం డిమాండ్లలో సాధారణంగా నాలుగు లేదా ఐదింటి మీద వివరంగా చర్చించాలని లోక్ సభ నిర్ణయిస్తుంది. ప్రతి సంవత్సరం వేరు వేరు మంత్రిత్వ శాఖలకు ఈ చర్చలు చేపడతారు, ఏ శాఖలకు చర్చలు చేపట్టాలన్నది పార్లమెంటు వ్యవహారాల సలహా కమిటీ నిర్ణయిస్తుంది. ఈ చర్చ తరవాత ఓటింగ్ చేపడతారు. ఇలా చర్చ లేకుండా చివరి రోజున ఓటింగ్ జరిగిన డిమాండ్లను గిలిటోన్ చేశారంటారు, అంటే ఆ అన్నింటికీ ఓటింగ్ ఒకేసారి జరుగుతుంది. |

| | |
|---|---|
| స్టాండింగ్ కమిటీలు | తమ పర్యవేక్షణలో ఉన్న మంత్రిత్వ శాఖల నిధుల కేటాయింపును తనిఖీ చేయటం స్టాండింగ్ కమిటీల విధులలో ఒకటి. అన్ని మంత్రిత్వ శాఖల పనిని పర్యవేక్షించటానికి ప్రస్తుతం 24 స్టాండింగ్ కమిటీలు ఉన్నాయి.<br><br>ఈ కమిటీలు వీటిని పరిశీలిస్తాయి:<br>(i) ఆ మంత్రిత్వ శాఖ కింద వివిధ కార్యక్రమాలు, పథకాలకు కేటాయించిన నిధులు<br>(ii) మంత్రిత్వ శాఖకు కేటాయించిన నిధుల వినియోగంలో తీరుతెన్నులు.<br><br>దీని కోసం కమిటీ ముందు ప్రతి మంత్రిత్వ శాఖ అధికారులు హాజరై అది అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి, కమిటీ పరిశీలిస్తున్న గ్రాంట్ల డిమాండుకు సంబంధించి అదనపు సమాచారాన్ని ఇవ్వాలి. ఒక మంత్రిత్వ శాఖకి సంబంధించిన ఖర్చుని పరిశీలిస్తున్నప్పుడు నిపుణలతో కమిటీ చర్చించవచ్చు, లేదా వాళ్ల అభిప్రాయాన్ని అడగవచ్చు.<br>ఈ సంప్రదింపుల ఆధారంగా పార్లమెంటుకి నివేదికను కమిటీలు సమర్పిస్తాయి. వివిధ మంత్రిత్వ శాఖలకు ప్రతిపాదించిన ఖర్చు ప్రభావాన్ని పార్లమెంటు సభ్యులు అర్థం చేసుకోటానికి, ఖర్చుని ఆమోదించటానికి ముందు అర్థవంతమైన చర్చకు కమిటీల సిఫారసులు ఉపయోగపడతాయి. |
| ఎస్టిమేట్స్ కమిటీ | ఆమోదించిన, చేసిన ఖర్చుపై, పరిపాలనకు సంబంధించిన సాధారణ విధి విధానాలపై పార్లమెంటు నియంత్రణకు ఎస్టిమేట్స్ కమిటీ దోహదపడుతుంది. ఈ కమిటీ ప్రధాన విధులు:<br>(అ) చేపట్టదగిన మెరుగుదలలు, పరిపాలన సంస్కరణలపై నివేదిక, (ఆ) పరిపాలనలో సామర్థ్యాన్ని తీసుకునిరావటానికి ప్రత్యామ్నాయ విధివిధానాలను సూచించటం<br>(ఇ) ప్రభుత్వ విధివిధానాల పరిమితికి లోబడే ప్రతిపాదిత ఖర్చు ఉందో, లేదో సూచించటం. ఇంతకుముందు, వివిధ మంత్రిత్వ శాఖల ప్రతిపాదిత ఖర్చును ఈ కమిటీ పరిశీలించేది. 1993 నుంచి ఈ పనిని శాఖల సంబంధిత స్టాండింగ్ కమిటీలు చేస్తున్నాయి. కొన్ని ప్రభుత్వ సంస్థల పనితీరును పరిశీలించటానికి దీని పని పరిమితమై ఉంది. |
| పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పిఎసి) | ప్రతి సిఏజి నివేదికను చర్చించటానికి పార్లమెంటుకి కష్టం, చాలా సమయం పడుతుంది కాబట్టి సిఏజి ఆడిట్ నివేదికలలోని అంశాలను పరిశీలించే బాధ్యతను పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పిఎసి)కి అప్పగించారు. పార్లమెంటు ఆమోదించిన దాని కోసమే ప్రభుత్వం డబ్బులు ఖర్చు చేస్తోందో, లేదో పిఎసి తనిఖీ చేస్తుంది. ఈ నివేదికలను పరిశీలించేటప్పుడు సిఏజి, వివిధ మంత్రిత్వ శాఖల అధికారులతో, నిపుణలతో పిఎసి సంప్రదిస్తుంది. వివిధ సిఫారసులను తీసుకున్నా, తిరస్కరించారో తెలియచేస్తూ పిఎసి ప్రతి నివేదికపై ప్రభుత్వం స్పందిస్తుంది. ఈ స్పందనల ఆధారంగా చర్యలు తీసుకున్న నివేదికలను పిఎసి తయారుచేసి పార్లమెంటు ముందు ఉంచుతుంది. |
| నీతి ఆయోగ్ | విధి విధానాలపై మేధోమథనానికి నీతి ఆయోగ్ని భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సహకార ఫెడరలిజం ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించటం దీని లక్ష్యం. ఇందుకు ఆర్థిక విధి విధానాలను రూపొందించే ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వాలను భాగస్వాములను చేస్తుంది. |

పట్టిక 3: బడ్జెట్కి సంబంధించి కొన్ని సాంకేతిక పదాలు

| పదం | వివరణ |
| --- | --- |
| వాస్తవిక ఖర్చు | గత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం వాస్తవికంగా ఖర్చు పెట్టిన మొత్తం, భారత సిఎజి కార్యాలయం దీనిని ఆడిట్ చేసి, ధృవీకరించిన మొత్తం. ఆడిట్ ప్రక్రియ కారణంగా ఈ గణాంకాలు రావటానికి కొంత సమయం పడుతుంది. |
| అప్రొపియేషన్ అకౌంట్ | దీనిని రాష్ట్ర అకౌంటెంట్ జనరల్ కార్యాలయం తయారు చేస్తుంది. అంతిమ గ్రాంటుకి, వాస్తవిక ఖర్చుకి మధ్య తేడా ఉంటే తెలియచేసి, వివరిస్తుంది. |
| అప్రొపియేషన్ బిల్ | అప్రొపియేషన్ బిల్ని రాష్ట్ర శాసన సభ ఆమోదిస్తుంది. శాసన సభ ఆమోదించిన గ్రాంట్లను మంజూరు చెయ్యడానికి, కన్సాలిడేటెడ్ నిధి నుంచి చేసే ఖర్చుకి డబ్బు తీసుకోటానికి ప్రభుత్వాన్ని ఇది అధీకృతం చేస్తుంది. |
| బడ్జెటు కంట్రోలింగ్ అధికారి | సాధారణంగా ఒక శాఖ అధిపతి (కొన్నిసార్లు ఆ శాఖలో ఇతర అధికారి) బడ్జెటు కంట్రోలింగ్ అధికారిగా ఉంటారు. ఖర్చుని నియంత్రించి, పర్యవేక్షించటం, రెవెన్యూని వసూలుచేయటం అతడు/ ఆమె బాధ్యత. |
| బడ్జెటు అంచనాలు (బిఇ) | ప్రస్తుత లేదా రాబోయే ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం 'ప్రతిపాదించే' ఖర్చుని బడ్జెటు అంచనాలు అంటారు. |
| క్యాపిటల్ అకౌంట్ | క్యాపిటల్ వ్యయం, క్యాపిటల్ ఆదాయాలు కలిసి క్యాపిటల్ అకౌంట్ బడ్జెటు తయారవుతుంది. ఆస్తులు సృష్టించటానికి లేదా లయబిలిటీలు తగ్గించటానికి చేసే ఖర్చుని క్యాపిటల్ వ్యయంగా నమోదు చేస్తారు.<br>ప్రభుత్వ ఆస్తులను తగ్గటానికి లేదా లయబిలిటీలు పెరగటానికి దారి తీసే ఆదాయాన్ని క్యాపిటల్ ఆదాయం అంటారు. అప్పుల రికవరీలు, పెట్టుబడుల ఉపసంహరణ, అప్పుల ద్వారా వచ్చే ఆదాయం ఇందుకు ఉదాహరణలు. |
| క్యాపిటల్ వ్యయం | ఆస్తులు సృష్టించటానికి లేదా లయబిలిటీలు తగ్గించటానికి చేసే ఖర్చుని క్యాపిటల్ వ్యయంగా నమోదు చేస్తారు. |
| క్యాపిటల్ ఆదాయాలు | ప్రభుత్వ ఆస్తులను తగ్గటానికి లేదా లయబిలిటీలు పెరగటానికి దారి తీసే ఆదాయాన్ని క్యాపిటల్ ఆదాయం అంటారు. అప్పుల రికవరీలు, పెట్టుబడుల ఉపసంహరణ, అప్పుల ద్వారా వచ్చే ఆదాయం ఇందుకు ఉదాహరణలు. |
| సెస్ | ఆపాటికే ఉన్న పన్ను మీద అదనపు పన్నుగా భారత దేశంలో ఒక ప్రత్యేక సరుకు లేదా సేవ మీద సెస్ని విధిస్తారు. ఇలా సెస్ ద్వారా సమకూరిన ఆదాయాన్ని నిర్దిష్ట ఉద్దేశాలకు/ఖర్చుకి ఉపయోగిస్తారు. ఉదాహరణకు, స్వచ్ఛ భారత్ సెస్ని కేవలం పారిశుద్ధ్య సంబంధిత పనులకే ఉపయోగించాలి, అంతేగాని, ఉదాహరణకి విద్యకి ఖర్చు చెయ్యకూడదు. |

| | |
|---|---|
| కన్సాలిడేటెడ్ నిధి | అధికరణం 266(1) కింద ఏర్పడిన కన్సాలిడేటెడ్ నిధిలో ప్రభుత్వానికి వచ్చిన అన్ని ఆదాయాలు, ప్రభుత్వం ఇచ్చిన అప్పుల నుంచి వసూలయిన మొత్తాలు, ప్రభుత్వం చేసిన కొత్త అప్పులు మొత్తం ఉంటాయి. బడ్జెటులో ప్రభుత్వం ప్రకటించిన ఖర్చు మొత్తం ఈ కన్సాలిడేటెడ్ నిధి నుంచి చేస్తారు. పార్లమెంటు అధీకృతించకుండా దీని నుంచి ప్రభుత్వం డబ్బులు తీసుకోలేదు. |
| కంటింజెన్సీ నిధి | భారత రాజ్యాంగంలోని అధికరణం 267 కింద కంటింజెన్సీ నిధి ఏర్పడింది. భారత రాష్ట్రపతి ఖర్చు చెయ్యటానికి ఈ నిధిలో 500 కోట్ల రూపాయలు ఉంటాయి. ముందుగా ఊహించని, అత్యవసర ఖర్చులకు ఈ నిధిని ఉపయోగించవచ్చు. దీని నుంచి ఖర్చు చెయ్యటానికి కన్సాలిడేటెడ్ నిధిలో లాగా ముందుగా పార్లమెంటు ఆమోదం అవసరం లేదు. అయితే తరవాత ఈ ఖర్చుకి పార్లమెంటు ఆమోదాన్ని ప్రభుత్వం పొందాల్సి ఉంటుంది. కంటింజెన్సీ నిధి నుంచి ఖర్చు చేసినంత పార్లమెంటు ఆమోదంతో కన్సాలిడేటెడ్ నిధి నుంచి  తీసి కంటింజెన్సీ నిధిని ప్రభుత్వం పూరించాల్సి ఉంటుంది. |
| కార్పొరేషన్ పన్ను | భారత దేశ పరిధిలోని (జాతీయ, బహుళజాతీయ/ విదేశీ) రిజిస్టర్డ్ కంపెనీలు/ కార్పొరేషన్ల ఆదాయం మీద కార్పొరేషన్ పన్ను విధిస్తారు. జాతీయ కంపెనీలపై ఎక్కడ నుంచి వచ్చిందన్న దానితో సంబంధం లేకుండా మొత్తం ఆదాయం మీద పన్ను వేస్తారు, అదే విదేశీ కంపెనీలకు భారత దేశంలోని కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం మీద మాత్రమే పన్ను విధిస్తారు. |
| లోటు | ఒక సంవత్సర కాలంలో ప్రభుత్వ ఆదాయాల కంటే ఖర్చు ఎక్కువ ఉన్న మొత్తం. |
| ప్రత్యక్ష పన్ను | ఒక వ్యక్తి మీద లేదా ఆస్తి మీద విధించే బదిలీ చెయ్యలేని పన్నుని ప్రత్యక్ష పన్ను అంటారు. |
| పెట్టుబడుల ఉపసంహారణ | ప్రభుత్వం తన ఆస్తులను ప్రత్యేకించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, ప్రాజెక్టులు, ఇతర స్థిరాస్తులను అమ్మటాన్ని పెట్టుబడుల ఉపసంహారణ అంటారు. |
| డ్రాయింగ్, డిస్బర్సింగ్ అధికారి (డిడిఓ) | బడ్జెటరీ కేటాయింపులను వినియోగించటానికి, నియంత్రించటానికి బడ్జెట్ కంట్రోలింగ్ అధికారి నియమించే సబార్డినేట్ అధికారిని డ్రాయింగ్, డిస్బర్సింగ్ అధికారి అంటారు. చెల్లింపులు చెయ్యటానికి ట్రెజరీ నుంచి డబ్బులు తీసే అధికారం ఉంటుంది కాబట్టి పథకాల అమలుకు డిడిఓ బాధ్యత వహిస్తారు. |
| ఈక్వలైజేషన్ లెవీ | భారత దేశంలో దీనిని 2016 లో ప్రవేశపెట్టారు. డిజిటల్ లావాదేవీలను పన్నుల పరిధిలోకి తీసుకుని రావటం ఈ లెవీ ఉద్దేశం. భారత దేశంలో కార్యకలాపాలు నిర్వహించే ఈ-కామర్స్ కంపెనీలకు వచ్చే ఆదాయంపై ఈ లెవీ విధిస్తారు. ఈక్వలైజేషన్ లెవీ అన్నది ప్రత్యక్ష పన్ను. వ్యాపారానికి వ్యాపారానికి మధ్య జరిగే లావాదేవీలపై పన్ను వేయటం దీని ఉద్దేశం. వాడుకలో దీనిని గూగుల్ పన్ను అంటారు. |
| వ్యయ బడ్జెటు | రాబోయే విత్త సంవత్సరంలో ప్రభుత్వం దేని మీద, ఎంత ఖర్చు పెట్ట దలుచుకుందో వ్యయ బడ్జెటు సమాచారాన్ని ఇస్తుంది. |

| | |
|---|---|
| విత్త లోటు | ఒక ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ మొత్తం ఖర్చు ఆ సంవత్సరంలోని ఆదాయం కంటే ఎక్కువ ఉన్నప్పుడు బడ్జెటులో ఏర్పడిన లోటుని విత్త లోటు అంటారు. ఫలితంగా, ఈ లోటును పూడ్చటానికి అప్పు తీసుకుంటుంది. ఈ లోటుని భర్తీ చెయ్యటానికి ఒక ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం సమకూర్చుకునే అదనపు వనరులను ఆ సంవత్సరానికి విత్త లోటు అంటారు. |
| విత్త భాద్యత, బడ్జెట్ యాజమాన్య (ఎఫ్ఆర్బిఎం) 2003 | ఎఫ్ఆర్బిఎం చట్టాన్ని మొదట చేసినప్పుడు కేంద్ర ప్రభుత్వం విత్త లోటుని జిడిపిలో 3 శాతానికి పరిమితం చెయ్యాలని నిర్దేశించారు. ఈ లక్ష్యాన్ని 2007-08 నాటికి చట్టం, చేరుకోవాలని పేర్కొన్నారు. అయితే ఈ కాల పరిమితిని ఎప్పటికప్పుడు పెంచుకుంటూ పోతున్నారు.<br>ఫైనాన్స్ చట్టం, 2018 ఈ లక్ష్యాన్ని 2017-18 నుంచి 2020-21 నాటికి పెంచింది. రెవెన్యూ లోటుని జిడిపిలో 2 శాతానికి పరిమితం చెయ్యాలన్న అంశాన్ని ఈ చట్టం తొలగించింది. |
| గూగుల్ పన్ను | ఈక్వలైజేషన్ లెవీని వాడుకలో గూగుల్ పన్ను అంటారు. డిజిటల్ కంపెనీల మీద ఈ లెవీ విధించారు కాబట్టి, డిజిటల్ సేవలకు గూగుల్ పర్యాయపదంగా ఉంది కాబట్టి ఈ పదం రూపొందింది. |
| గ్రాంట్స్-ఇన్-ఏడ్<br><br>జిఎస్టి పరిహార సెస్ | ప్రభుత్వంలోని కింది స్థాయికి పై స్థాయి గ్రాంట్స్-ఇన్-ఏడ్ అందిస్తుంది. ఇక్కడ, రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. వీటిని తిరిగి చెల్లించనవసరం లేదు కాబట్టి ఇవి అప్పులు కావు.<br><br>పొగాకు, పొగాకు సంబంధిత ఉత్పత్తులు, బొగ్గు, ఏరేటెడ్ పానీయాలు, లక్షరీ కార్లు వంటి కొన్ని వస్తువుల మీద జిఎస్టి తోపాటు జిఎస్టి పరిహార సెస్ విధిస్తారు. ఈ రకంగా సమకూరిన ఆదాయాన్ని జిఎస్టి సేకరణ అనుకున్న స్థాయిలో లేని రాష్ట్రాలకు ఆర్థిక పరిహారం చెల్లించటానికి ఉపయోగిస్తారు. |
| స్థూల రాష్ట్ర స్థానిక ఉత్పత్తి (జిఎస్డిపి) | ఒక రాష్ట్ర సరిహద్దులలో నిర్దిష్ట కాలంలో ఉత్పత్తి చేసిన అన్ని సరుకులు, సేవల ఆర్థిక విలువను జిఎస్డిపి అంటారు. |
| గిలిటోన్ | గ్రాంట్ల కోసం డిమాండ్లలో సాధారణంగా నాలుగు లేదా ఐదింటి మీద వివరంగా చర్చించాలని లోక్ సభ నిర్ణయిస్తుంది. ప్రతి సంవత్సరం వేరు వేరు మంత్రిత్వ శాఖలకు ఈ చర్చలు చేపడతారు, ఏ శాఖలకు చర్చలు చేపట్టాలన్నది పార్లమెంటు వ్యవహారాల సలహా కమిటీ నిర్ణయిస్తుంది. ఈ చర్చ తరవాత ఓటింగ్ చేపడతారు. ఇలా చర్చ లేకుండా చివరి రోజున ఓటింగ్ జరిగిన డిమాండ్లను గిలిటోన్ చేశారంటారు, అంటే ఆ అన్నింటికీ ఓటింగ్ ఒకేసారి జరుగుతుంది. |
| ఆదాయ పన్ను | వ్యక్తులు, కంపెనీలు కాని సంస్థల ఆదాయం మీద ఆదాయ పన్ను చట్టం, 1961 కింద విధించే పన్నుని ఆదాయ పన్ను అంటారు. |
| పరోక్ష పన్ను | ఒక లావాదేవీ మీద బదిలీ చేయగల పన్నుని విధించినప్పుడు దానిని పరోక్ష పన్ను అంటారు. |

| | |
|---|---|
| సమగ్ర విత్త యాజమాన్య వ్యవస్థ (ఐఎఫ్ఎంఎస్) | ఐఎఫ్ఎంఎస్ అన్నది బడ్జెటింగ్, అకౌంటింగ్ వ్యవస్థ, దీని ద్వారా ప్రభుత్వ బడ్జెటు, ఖర్చు, చెల్లింపులు వంటివాటిని నిర్వహిస్తారు. |
| స్థానిక సంస్థల గ్రాంటు | రాజ్యాంగంలోని 275(1) అధికరణం కింద స్థానిక సంస్థల గ్రాంటుని నిర్ణయిస్తారు. పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థలకి ఇచ్చే గ్రాంటు ఇందులో ఉంటుంది. |
| మోటారు వాహనాల పన్ను | మోటారు వాహనాల పన్ను చట్టం కింద ప్రతి మోటారు వాహనం మీద రాష్ట్రం విధించే పన్నుని మోటారు వాహనాల పన్ను అంటారు. పన్ను మోతాదుని కాలక్రమంలో మార్చే హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఉంది. |
| పన్నేతర ఆదాయం | సంపద, ఆదాయం, ఆస్తుల మీద విధించే పన్నుల పరిధి లేని ఆదాయాన్ని పన్నేతర ఆదాయంగా వర్గీకరిస్తారు. సహజ వనరులు సమృద్ధిగా ఉన్న రాష్ట్రాలు ఖనిజాలు, లోహాల వంటి పన్నేతర వనరుల నుంచి ఆదాయాన్ని సమకూర్చుకోటానికి ప్రయత్నిస్తాయి. వడ్డీ ఆదాయాలు, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల నుంచి లాభాలు, డివిడెండ్లు, సాధారణ, సామాజిక, ఆర్థిక సేవలపై విధించే వినియోగ రుసుములు వంటివి పన్నేతర ఆదాయానికి ప్రధాన వనరులు. |
| డివొల్యుషన్ అనంతర రెవెన్యూ లోటు గ్రాంట్ | ఒక రాష్ట్ర ఖర్చుకీ, ఆదాయానికి మధ్య తేడాని డివొల్యుషన్ అనంతర రెవెన్యూ లోటు గ్రాంట్ పూరిస్తుంది. రాష్ట్రాలకు వచ్చిన ఏదైనా నష్టాన్ని (కేంద్ర ప్రభుత్వ నుంచి) పూరించటానికి ఆర్థిక కమీషన్ రూపొందించిన విధానం ఇది. |
| పబ్లిక్ అకౌంట్స్ | రాజ్యాంగంలోని 266(1) అధికరణం కింద పబ్లిక్ అకౌంట్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ సాధారణ ఆదాయాలు, ఖర్చులు కాని కొన్ని లావాదేవీలు ప్రభుత్వ అకౌంట్స్లోకి వస్తాయి. ప్రావిడెంట్ నిధి, చిన్న మొత్తాల పొదుపులు, ఇతర డిపాజిట్ల వంటి వాటిల్లో ప్రభుత్వం ఒక బ్యాంకు లాగా పనిచేస్తుంది. ఇలా వచ్చిన డబ్బు, సంబంధిత చెల్లింపులను పబ్లిక్ అకౌంట్ నుంచి నిర్వహిస్తుంది. పబ్లిక్ అకౌంట్లో ఉన్న డబ్బు ప్రభుత్వానిది కాదు, దానిని జమ చేసిన అధికారులు, వ్యక్తులకు అంతిమంగా ఈ డబ్బును ప్రభుత్వం తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. కాబట్టి, పబ్లిక్ అకౌంట్ నుండి చెల్లింపులు చేయటానికి శాసన ఆమోదం అవసరం లేదు. |
| ప్రభుత్వ అప్పు | భారత కన్సాలిడేటెడ్ నిధి కింది కేంద్ర ప్రభుత్వ మొత్తం లయబిలీటలను ప్రభుత్వ అప్పు అంటారు. |
| ఆదాయ పద్దు | ఆదాయ పద్దులో రెవెన్యూ ఆదాయాలు, రెవెన్యూ ఖర్చు ఉంటాయి. ఆస్తులు సృష్టించని, లయబిలిటీలు తగ్గించని ఖర్చుని రెవెన్యూ ఖర్చు అంటారు. జీతాలు, సబ్సిడీలు, వడ్డీ చెల్లింపులు వంటివి దీనికి ఉదాహరణలు.<br>పన్నుల నుంచి వచ్చిన మొత్తం, పన్నేతర ఆదాయ వనరులు, ఇతర ఆదాయాలను ఆదాయ పద్దులో నమోదు చేస్తారు. ఆదాయ పన్ను, కార్పొరేషన్ పన్ను, కేంద్ర ఎక్సైస్ డ్యూటీ వంటివి పన్ను ఆదాయాలు. వడ్డీ ద్వారా వచ్చే ఆదాయం, రుసుములు/ వినియోగదారు రుసుములు, ప్రభుత్వ రంగ సంస్థల నుంచి వచ్చే లాభం లేదా డివిడెండు వంటివి పన్నేతర ఆదాయానికి ఉదాహరణలు. |
| ఆదాయాల బడ్జెటు | రాబోయే విత్త సంవత్సరంలో తన ఖర్చులకు డబ్బును ఎంత మొత్తంలో, ఎక్కడ నుంచి సమీకరించుకోదలిచిందో తెలియచేసే వివరాలను ఆదాయ బడ్జెటు అంటారు. |

| | |
|---|---|
| రెవెన్యూ లోటు | రెవెన్యూ ఆదాయానికి మించి ఎక్కువ ఉన్న రెవెన్యూ ఖర్చుని రెవెన్యూ లోటు అంటారు. ఆస్తులు సృష్టించని, లయబిలీటలను తగ్గించని ఏదైనా ఖర్చు/ ఆదాయాన్ని రెవెన్యూ ఖర్చు/ ఆదాయంగా పరిగణించరు. |
| సవరించిన అంచనాలు (ఆర్ఇ) | గత సంవత్సరం బడ్జెటులో ప్రకటించిన అంచనాలను సవరించి తరవాత సంవత్సరం బడ్జెటులో ప్రకటించిన వాటిని సవరించిన అంచనాలు అంటారు. |
| రెవెన్యూ ఖర్చు | ఆస్తులు సృష్టించని, లయబిలిటీలు తగ్గించని ఖర్చుని రెవెన్యూ ఖర్చు అంటారు. జీతాలు, సబ్సిడీలు, వడ్డీ చెల్లింపులు వంటివి దీనికి ఉదాహరణలు. |
| రెవెన్యూ రాబడులు | పన్నుల నుంచి వచ్చిన మొత్తం, పన్నేతర ఆదాయ వనరులు, ఇతర ఆదాయాలను ఆదాయ పద్దులో నమోదు చేస్తారు. ఆదాయ పన్ను, కార్పొరేషన్ పన్ను, కేంద్ర ఎక్సైజ్ డ్యూటీ వంటివి పన్ను ఆదాయాలు. వడ్డీ ద్వారా వచ్చే ఆదాయం, రుసుములు/ వినియోగదారు రుసుములు, ప్రభుత్వ రంగ సంస్థల నుంచి వచ్చే లాభం లేదా డివిడెండు వంటివి పన్నేతర ఆదాయానికి ఉదాహరణలు. |
| అమ్మకపు పన్ను | పన్ను విధించే సరుకులపై సాధారణంగా అమ్మకం జరిగే సమయంలో అమ్మకపు పన్ను విధిస్తారు. సరుకు మొత్తం విలువ మీద శాతంగా దీనిని నిర్ణయిస్తారు. భారత దేశంలో అమ్మకపు పన్నుని కేంద్ర చట్టం (కేంద్ర అమ్మకపు పన్ను) కింద, రాష్ట్ర ప్రభుత్వాల (అమ్మకపు పన్ను) చట్టాల కింద విధించవచ్చు. |
| సేవల పన్ను | బ్యాంక్ లేదా హోటల్ వంటి సంస్థలు అందించే సేవల మీద సేవా పన్ను విధిస్తారు. ఈ పన్నుని వసూలు చేసి, ప్రభుత్వానికి చెల్లించాల్సిన బాధ్యత సేవలు అందించే వారి మీద ఉంటుంది. సరుకులు, సేవల పన్ను (జిఎస్టి)లో ఎక్సైజ్ డ్యూటీలు, సేవా పన్నులు రెండూ ఉంటాయి. |
| స్టాంపులు, రిజిస్ట్రేషన్ డ్యూటీ | ఆస్తుల అమ్మకం, బదిలీపై విధించే డ్యూటీని స్టాంప్ డ్యూటీ అంటారు. చాలా రాష్ట్రాలకు పన్ను ఆదాయంలో ఇది ప్రధాన వనరు. |
| (ఎస్డిఎల్) | మార్కెట్ నుంచి తమ రుణ అవసరాల కోసం రాష్ట్రాలు జారీ చేసిన తారీఖు వేసిన సెక్యురిటీలను ఎస్డిఎల్ అంటారు. |
| రాష్ట్ర ఎక్సైజ్ డ్యూటీ | కేంద్ర ఎక్సైజ్ డ్యూటీ లేదా సెన్వాట్ లాగా కాకుండా రాష్ట్ర ఎక్సైజ్ డ్యూటీని మద్యం, అనుబంధ ఉత్పత్తుల మీద, నార్కోటిక్స్ మీద విధిస్తారు. |
| అనుబంధ బడ్జెటు | ఆర్థిక సంవత్సరం మొదలు కాకముందే బడ్జెట్లను చేస్తారు. బడ్జెట్లోని ఆదాయ, వ్యయ అంకెలు ప్రభుత్వం వేసిన అంచనాలు.<br>అయితే, చాలాసార్లు బడ్జెటులో అంచనా వేసిన దానికంటే పరిస్థితులు భిన్నంగా ఉంటాయి. ఉదాహరణకు రెవెన్యూ ఎక్కువగా ఉండవచ్చు, లేదా అదనపు ఖర్చు చేయాల్సిన అవసరం ఏర్పడవచ్చు. ఇటువంటి సందర్భాలలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే ప్రభుత్వం చిన్న బడ్జెటును చేయవచ్చు. ఇటువంటి బడ్జెట్లను 'అనుబంధ బడ్జెట్లు' అంటారు.<br>పూర్తి బడ్జెట్లతో పోలిస్తే వీటి మొత్తాలు తక్కువ, సాధారణంగా ఎంపిక చేసిన ప్రాంతాలపై దృష్టిని కేంద్రీకరిస్తాయి. |

| | |
|---|---|
| సర్చార్జి | ఏదైనా పన్నుపై అదనపు లెవీ విధించటాన్ని సర్చార్జి అంటారు. అయితే, సెస్ లాగా కాకుండా ఇలా వచ్చిన మొత్తాన్ని దేని కోసమైనా ఖర్చు చేయవచ్చు. |
| పన్ను | ప్రజా సేవలు అందించటానికి గాను ప్రభుత్వానికి అర్హులైన పన్ను చెల్లింపుదారులు తప్పనిసరిగా కట్టే మొత్తాన్ని పన్ను అంటారు. |
| పన్ను-జిడిపి నిష్పత్తి | దేశ ఆదాయంలో పన్నుల ఆదాయాన్ని శాతంలో పన్ను-జిడిపి నిష్పత్తి చూపిస్తుంది. ప్రజా సేవలు అందించటానికి ఒక దేశం దగ్గర ఉన్న వనరుల అందుబాటుని దీని ద్వారా ఇతర దేశాలతో పోల్చవచ్చు. |
| పన్నుల ఆదాయం | వ్యక్తుల, సంస్థల మీద విధించిన వివిధ ప్రత్యక్ష, పరోక్ష పన్నుల ద్వారా వసూలైన మొత్తం డబ్బుని పన్నుల ఆదాయం అంటారు. |
| కేంద్ర ఎక్సైస్ డ్యూటీ | కేంద్ర ఎక్సైస్ చట్టం, 1944, కేంద్ర ఎక్సైస్ టారిఫ్ చట్టం కింద దేశీయ వినిమయం కోసం భారత దేశంలో ఉత్పత్తి చేసిన సరుకులపై కేంద్ర ప్రభుత్వం విధించే ఉత్పత్తి పన్నుని యూనియన్ ఎక్సైస్ డ్యూటీ అని అంటారు. 1999 నుంచి దీనిని కేంద్ర విలువ ఆధారిత పన్ను (సెన్వాట్) అంటున్నారు. మద్యం, మద్యం సంబంధిత ఉత్పత్తులు, నార్కోటిక్ వస్తువులు వంటి కొన్ని వస్తువులు రాష్ట్ర ఎక్సైస్ డ్యూటీ పరిధిలోకి వస్తాయి, వీటిని రాష్ట్రాలు వసూలు చేస్తాయి. |
| విలువ ఆధారిత పన్ను (వాట్) | వాట్ అన్నది పలు దశలలో విధించే పన్ను. సరుకుల సరఫరాలోని ప్రతి దశలో మొత్తం అమ్మకం విలువ మీద కాకుండా ఆ దశలో 'పెరిగిన విలువ'పై పన్ను వేస్తారు. సరఫరా శృంఖలంలోని ముందు దశలో ఉత్పాదకాలపై చెల్లించిన దానికి వాట్ వ్యవస్థలో పన్ను చెల్లింపుదారులకు క్రెడిట్ లభిస్తుంది.<br>వాట్కి మరొక రూపమే సరుకులు, వస్తువుల పన్ను (జిఎస్టి). |
| ఆమోదించి, చేసిన ఖర్చు | శాసన సభ/ పార్లమెంటు అధీకృతం చేసే ఖర్చుని ఆమోదించిన ఖర్చు అంటారు. అలా కాకుండా ఏదైనా ఖర్చుని ఆటోమాటిక్గా కన్సాలిడేటెడ్ నిధి నుంచి చేస్తే దానిని ఛార్జ్డ్ ఖర్చు అంటారు. అన్ని రాజ్యాంగ సంస్థలపై ఖర్చు, వడ్డీ చెల్లింపులు, రాష్ట్రపతి, లోక్ సభ స్పీకర్ వంటి వాళ్ల జీతాలు వంటివి ఛార్జ్డ్ ఖర్చు కిందకు వస్తాయి. వీటి మీద పార్లమెంటు చర్చించవచ్చు కానీ ఓటే చేయాల్సిన అవసరం లేదు. |

2. **ఓపెన్ బడ్జెట్స్ ఇండియా** (https://openbudgetsindia.org/): బడ్జెటు మౌలికాంశాలు, కేంద్ర, రాష్ట్ర, జిల్లా స్థాయిలలో పథకాల వారీగా బడ్జెటు ధోరణులు, బడ్జెట్ సమాచారం ఇక్కడ దొరుకుతుంది.

3. **శిక్షణా పరికరాలు**

- బ్రాంచింగ్ దృశ్యాలు: https://www.elucidat.com/showcase/#a-support-net
- https://www.elucidat.com/blog/online-training-examples/
- ఆన్లైన్ శిక్షణను తయారు చేయటం ఎలా: https://fitech.io/app/uploads/2019/09/The-Design-Book-for-Online-Learning-v-1.4.1-EN-web.pdf

**నేషనల్ కాంపేన్ ఆన్ దళిత్ హ్యూమన్ రైట్స్**
**(ఎన్సిడిహెచ్ఆర్)**

8/1, సౌత్ పటేల్ నగర్, రెండవ అంతస్తు కొత్త ఢిల్లీ - 110008
ఫోన్: +91-11-25842249
ఈ మేల్: info@ncdhr.org.in
వెబ్సైట్: www.ncdhr.org.in

**సెంటర్ ఫర్ బడ్జెట్ ఎండ్ గవర్నెన్స్ అకౌంటబిలిటి**
**(సిబిజిఎ)**

బి-7 ఎక్స్టెన్షన్/110 ఎ (కింది అంతస్తు), హర్సుఖ్ మార్గ్,
సఫ్దర్జంగ్ ఎన్క్లేవ్, కొత్త ఢిల్లీ – 110029
ఫోన్: +91-11-49200400/401/402
ఈ మేల్: info@cbgaind.org
వెబ్సైట్: www.cbgaindia.org